

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 93 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 20 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## బొండా ఉమ ప్రశ్నకు అసెంబ్లీలో పవన్ కల్యాణ్ రిప్లయ్...


2

- ఆయన (ఉమ) తన వ్యాఖ్యలు సరిదిద్దుకోవాలేమోనన్న పవన్
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందరికీ అందుబాటులో ఉంటుందని స్పష్టీకరణ
- త్వరలోనే బోర్డును పూర్తిస్థాయిలో పనిచేయిస్తానని హామీ

## జగన్ చేతకాని పాలనలో

# పోలవరం పనులు రివర్స్ అయ్యాయి

- అసెంబ్లీలో సాగునీటి రంగంపై ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- గత ప్రభుత్వ చేతకానితనంతోనే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని విమర్శ
- 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం
- రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- గత ఐదేళ్లలో సాగునీటిపై అతి తక్కువ ఖర్చు చేశారంటూ గణాంకాలతో విమర్శ
- 738 కిలోమీటర్ల నుంచి నీళ్లిచ్చి కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానన్న సీఎం



మిగతాది 2లో

అమరావతి : ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయనించిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభించిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అసమర్థత, అహంకారం వల్లే రూ. 400 కోట్లతో నిర్మించిన పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు.

## గత పాలనలో నిర్లక్ష్యమే..

## ప్రాజెక్టులు ధ్వంసం: మంత్రి నిమ్మల


2

- పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని మంత్రి నిమ్మల విమర్శించారు.
- టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు.
- 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

అమరావతి, సెప్టెంబర్ 19: జలవనరుల శాఖపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. జలవనులర శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చాక 10 లక్షల కోట్ల రూపాయాలు అప్పులు వారసత్వంగా వచ్చాయన్నారు. ఒక్క సంవత్సరం వర్షాలు బాగాపడితే రెండు మూడేళ్లు కరవు బారిన పడకుండా ప్రజలను కాపాడుకోవచ్చు అని సీఎం అంటారని తెలిపారు. పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు.

# బాలాకోట్ సమయంలో మనవాళ్లే అడిగారు..

- బాలకోట్ దాడుల అనుభవంతోనే 'ఆపరేషన్ సిందూర్' విజయం
- గతంలో ఆధారాలు అడిగి విమర్శించారని గుర్తుచేసిన వాయుసేన చీఫ్
- ఈసారి రాజకీయ సంకల్పం బలంగా ఉందని స్పష్టం
- తొలిసారిగా త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్
- పాక్ ఉగ్ర స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేశామన్న ఐఏఎఫ్
- సివిల్ విమానాలు తిరుగుతున్నా లక్ష్యాలను ఛేదించామని వెల్లడి

## ఆపరేషన్ సిందూర్ సమయంలో పక్కాగా దెబ్బకొట్టాం


మిగతాది 2లో

ఢిల్లీ : ఆరేళ్ల క్రితం జరిగిన బాలాకోట్ వైమానిక దాడుల అనంతరం ఎదురైన విమర్శలు, ప్రశ్నలే ఇటీవలే నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయానికి బలమైన పునాది వేశాయని భారత వాయుసేన అధిపతి (ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బాలకోట్ అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలు తాజా ఆపరేషన్‌ను పక్కాగా అమలు చేయడానికి ఎంతగానో దోహదపడ్డాయని స్పష్టం చేశారు. 2019 నాటి బాలాకోట్ దాడిని గుర్తుచేసుకుంటూ, "ఆపరేషన్ విజయవంతమైనప్పటికీ మనవాళ్లే మమ్మల్ని పదేపదే ప్రశ్నలు అడిగారు. నష్టం జరిగినట్టు అక్కడేమీ కనిపించలేదని

## ప్రతి శాఖ పూర్తి

# ప్రతిపాదనలతో రావాలి..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టమైన దిశానిర్దేశం


- అభివృద్ధి పనులను శాఖల వారీగా ప్రాధాన్యత క్రమంలో రేషనలైజేషన్ చేసుకొని రావాలని డిప్యూటీ సీఎం,
- ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలో వచ్చిన ప్రతిపాదనలను సమావేశంలో సమీక్షించారు.


2

హైదరాబాద్: అభివృద్ధి పనులను శాఖల వారీగా ప్రాధాన్యత క్రమంలో రేషనలైజేషన్ చేసుకొని రావాలని డిప్యూటీ సీఎం, సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు సబ్ కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. 1:3 శాతం చొప్పున ప్రతిపాదనలు తీసుకురావాలని, ప్రతిపాదనల సంఖ్య ఎక్కువగా ఉంటే సంవత్సరాల వారిగా ప్రాధాన్యత క్రమంలో విభజన చేయాలని అధికారులను

## ఇండియా, మోదీ నాకు మంచి సన్నిహితులే: డోనాల్డ్ ట్రంప్

భారతీయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచడంతో రెండు దేశాల మధ్య ప్రచ్ఛన్న వాణిజ్య యుద్ధం సాగుతోంది. సెప్టెంబర్ 17వ తేదీన మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.



లండన్: వాణిజ్య యుద్ధం నేపథ్యంలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బలహీనపడ్డ విషయం తెలిసిందే. అయితే ప్రధాని మోదీపై మాత్రం ట్రంప్ తన ప్రశంసలను ఆపడం లేదు. ప్రధాని మోదీకి మిగతా..2లో

## "అర్బన్ మావోయిస్ట్"... రాహుల్ గాంధీపై ఫడ్నవీస్ ఫైర్

- జెన్ జెడ్ యువతను ఉద్దేశించి రాహుల్ గాంధీ పోస్ట్
- రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన దేవేంద్ర ఫడ్నవీస్
- రాజ్యాంగంపై, వ్యవస్థలపై రాహుల్‌కు విశ్వాసం లేదని ఆరోపణ
- ప్రభుత్వాన్ని కూల్చేందుకు యువతను రెచ్చగొడుతున్నారని ఫడ్నవీస్ విమర్శ
- రాహుల్ సలహాదారులది కూడా మావోయిస్టు మనస్తత్వమేనని వ్యాఖ్య



ఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ ఒక 'అర్బన్ మావోయిస్ట్' అని, ఆయనకు దేశ రాజ్యాంగంపై ఏమాత్రం నమ్మకం లేదని సంచలన ఆరోపణలు చేశారు. 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని ఆరోపిస్తూ రాహుల్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఈ రాజకీయ దుమారానికి కారణమైంది. మిగతా..2లో

## 35 వేల కోట్ల ఖర్చు.. 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు.. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజినీరింగ్ నైపుణ్యానికి మరో నిదర్శనం


2

- రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం, అమోఘమని ఎద్దేవా చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజినీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనమని ధ్వజమెత్తారు.

## హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాలతో

# మాట్లాడతాం

- ట్రంప్ విధానాలు అమెరికాకే నష్టం చేస్తాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- అమెరికాను వీడాలనుకునే సంస్థలు తెలంగాణకు రావాలని ఆహ్వానం
- ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాలతో చర్చిస్తామని వెల్లడి
- తెలంగాణకు వచ్చే సంస్థలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ
- దేశంలో, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అంతర్జాతీయ కంపెనీలకు పిలుపు


వివరాలు 2లో..

హైదరాబాద్: అంతర్జాతీయ సంస్థలు, ముఖ్యంగా అమెరికాలోని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ఆహ్వానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించే కొన్ని విధానాలు ఆ దేశానికే నష్టం కలిగించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అక్కడి నుంచి తమ కార్యకలాపాలను మార్చాలనుకునే సంస్థలకు భారతదేశం, తెలంగాణ సరైన గమ్యస్థానమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే సంస్థలు అమెరికాను వీడాలనుకుంటే, వారికి తెలంగాణ స్వాగతం పలుకుతుంది. భారతదేశానికి రండి. ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. ఇక్కడ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతీయ విద్యార్థులను అమెరికా విశ్వవిద్యాలయాల్లోకి రానివ్వబోమని డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకుంటే, ఆ విశ్వవిద్యాలయాలే

మొదటి పేజి తరువాయి

## గత పాలనలో నిర్లక్ష్యమే..

## ప్రాజెక్టులు ధ్వంసం: మంత్రి నిమ్మల

టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. హంద్రీనీవ ద్వారా కృష్ణమ్మ జలాలను 700కు పైగా కిలో మీటర్లు తీసుకువెళ్లామన్నారు. 2026 జూలైకి వెలుగొండ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు క్లియర్ చేయాలని నిర్ణయించామన్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మెయింటెనెన్స్ లేకపోతే ఇబ్బంది ఉంటుందన్నారు. గత ప్రభుత్వం గ్రీజు కూడా పెట్టలేదని... దీని వల్ల ప్రాజెక్టులు, గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. మెయింటెనెన్స్ నిమిత్తం 3 విడుతల్లో రూ.800 కోట్లు సిఎం ఇచ్చారని సభలో తెలిపారు. ఐడీసీ లిఫ్ట్ ఇరిగేషన్లలో 1040 ఉంటే వాటిలో 140 మాత్రామే ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. దీనికి కారణం కూడా గత ప్రభుత్వ నిర్లక్ష్యమే... వాటిని సరిచేస్తున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చాలని ఇరిగేషన్ శాఖను ప్రక్షాళన చేసి ముందుకు తీసుకువెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాలతో మాట్లాడతాం

భారత్‌కు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలతో కూడా సంప్రదింపులు జరుపుతామని ఆయన తెలిపారు. తెలంగాణకు తరలివచ్చే సంస్థలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

### తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం "తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047"ను రూపొందించామని, దీనిని ఈ ఏడాది డిసెంబర్ 9న అధికారికంగా విడుదల చేస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును 70 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్లకు విస్తరిస్తామని, రోజువారీ ప్రయాణికుల సంఖ్యను 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచడమే లక్ష్యమని వివరించారు. సబర్మతీ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును చేపట్టి హైదరాబాద్ రూపురేఖలు మారుస్తామన్నారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించిన ఆయన, వారు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని కోరారు.

## ప్రతి శాఖ పూర్తి ప్రతిపాదనలతో రావాలి..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టమైన దిశానిర్దేశం

అభయ్ స్టేట్‌మెంట్‌తో మాకు సంబంధం లేదు.. మావోయిస్టు జగన్ పేరిట మరో సంచలన లేఖ

సూచించిన మేరకు అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు వారంలోగా పూర్తిస్థాయి ప్రతిపాదనలతో సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. రోడ్ల పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సబ్ కమిటీ సభ్యులు ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలో వచ్చిన ప్రతిపాదనలను సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వివిధ శాఖల కార్యదర్శులు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాకోట్ సమయంలో మనవాళ్లే అడిగారు..

## ఆపరేషన్ సిందూర్ సమయంలో పక్కాగా దెబ్బకొట్టాం

మనం మనవాళ్లనే ఎక్కువగా అడుగుతాము. పక్క వాళ్ల గురించి పట్టించుకోము. ఆ అనుభవమే ఈసారి 'ఆపరేషన్ సిందూర్' ప్రణాళికను, కమ్యూనికేషన్ వ్యూహాలను మెరుగ్గా రూపొందించుకోవడానికి సహాయపడింది" అని ఆయన వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై 'ఆపరేషన్ సిందూర్' ఒక నిర్ణయాత్మకమైన, పక్కా ప్రణాళికతో కూడిన మిషన్ అని అభివర్ణించారు. ఈ ఏడాది మే నెలలో పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి బలమైన రాజకీయ సంకల్పమే కారణమని అమర్ ప్రీత్ సింగ్ అన్నారు. "ఈసారి మాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు, ఎలాంటి ఆంక్షలు విధించలేదు. మా నాయకత్వం మాకు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది" అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, తొలిసారిగా త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ)తో కలిసి పూర్తి సమన్వయంతో పనిచేశాయని ఆయన వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ తమ ఎయిర్‌ఫీల్డులను మూసివేయకపోవడం, గగనతలంలో పౌర విమానాలు తిరుగుతుండటం వంటి సవాళ్లు ఎదురయ్యాయని, ఇది లక్ష్యాలను గుర్తించడాన్ని మరింత క్లిష్టతరం చేసిందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ, భారత వాయుసేన ఉగ్రవాద స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేసిందని అన్నారు. "శత్రువులు వెనక్కి తగ్గనప్పుడు, వారిని గట్టిగా దెబ్బకొట్టాం. వారి బేస్‌లు, రాడార్లు, కంట్రోల్ సెంటర్లు, విమానాలు భారీగా నష్టపోయాయి" అని ఆయన స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' కేవలం సైనిక విజయం మాత్రమే కాదని, క్లిష్ట పరిస్థితుల్లోనూ కచ్చితత్వంతో దాడులు చేయగల భారత సామర్థ్యానికి ఇదొక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

## ఇండియా, మోదీ నాకు మంచి సన్నిహితులే: డోనాల్డ్ ట్రంప్

తాను సన్నిహితంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సెప్టెంబర్ 17వ తేదీన మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు. ఇండియాకు చాలా దగ్గరగా ఉన్నానని, ప్రధాని మోదీ కూడా తనకు దగ్గరి వ్యక్తే అని, ఫోన్‌లో మాట్లాడి బర్త్‌డే విషెస్ చెప్పినని, తమ మధ్య మంచి సంబంధాలు ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని చెప్పడం గమనార్హం. రష్యా వద్ద ఇంధనం కొంటున్న భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. భారతీయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచడంతో రెండు దేశాల మధ్య ప్రచ్ఛన్న వాణిజ్య యుద్ధం సాగుతోంది. అయితే ద్వైపాక్షిక చర్చల ద్వారా వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోనున్నట్లు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ తెలిపారు.

## 35 వేల కోట్ల ఖర్చు.. 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు..

## కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజినీరింగ్ నైపుణ్యానికి మరో నిదర్శనం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మేడిగట్ట నుంచి మల్లన్నసాగర్ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.84 వేల కోట్లు అయితే, కేవలం తమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు చేపట్టే ప్రాణహిత-చేవెళ్లకు రూ.35 వేల కోట్లు వెచ్చిస్తున్నారని చెప్పారు. రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం, అమోఘమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజినీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనమని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వరట అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'మేడిగడ్డ టు మల్లన్న సాగర్ మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడిహెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట. కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట. కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 %వీజ% మాత్రమేనట. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట. 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజినీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

## "అర్బన్ మావోయిస్ట్"...

## రాహుల్ గాంధీపై ఫడ్నవీస్ ఫైర్

ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని ఫడ్నవీస్ అభివర్ణించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఫడ్నవీస్, రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల ద్వారా అరాచకాన్ని ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చివేయాలంటూ జెన్ జెడ్ యువతను రెచ్చగొట్టేలా ఆయన పోస్ట్ ఉందని మండిపడ్డారు. "ఇది ఓట్ల దొంగతనం గురించి కాదు, రాహుల్ గాంధీ మానసిక గురించి. మన దేశ రాజ్యాంగంపై, అది ఏర్పాటు చేసిన వ్యవస్థలపై ఆయనకు నమ్మకం లేదు. అందుకే వాటిని నిరంతరం తిరస్కరిస్తున్నారు" అని ఫడ్నవీస్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మావోయిస్టులు మాట్లాడే భాషనే రాహుల్ కూడా మాట్లాడుతున్నారని ఫడ్నవీస్ ఆరోపించారు. "ఈ రోజు ఆయన తనను తాను ఒక అర్బన్ మావోయిస్ట్‌గా నిరూపించుకున్నారు. రాజ్యాంగబద్ధ ప్రభుత్వాన్ని కూలదోయాలని యువతకు పిలుపునిస్తున్నారు. కానీ, ఈ కొత్తతరం భారత యువతకు రాజ్యాంగంపై పూర్తి విశ్వాసం ఉంది. వారు ఇలాంటి మాటలను పట్టించుకోరు" అని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాహుల్ మాత్రమే కాదని, ఆయనకు సలహాలు ఇచ్చే వారికి కూడా ఇలాంటి 'అర్బన్ మావోయిస్ట్' మనస్తత్వమే ఉందని ఫడ్నవీస్ విమర్శించారు. ఈ వివాదానికి మూలం గురువారం సాయంత్రం రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్. "దేశ యువత, విద్యార్థులు, జెన్ జెడ్... మీరే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవాలి. నేను మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను.

# జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయి

మొదటి పేజి తరువాయి

కాంట్రాక్టర్లను మార్చవద్దని కేంద్ర జలసంఘం సూచించినా పెడచెవిన పెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు. సాగునీటి రంగంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని గణాంకాలతో సహా ఎత్తిచూపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై రూ. 68,417 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 12,454 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం పనులను, గత ఐదేళ్లలో కేవలం 3.84 శాతం మాత్రమే ముందుకు తీసుకెళ్లారని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలోని నదుల అనుసంధానం ద్వారానే శాశ్వత నీటి భద్రత సాధ్యమని తాను బలంగా నమ్ముతానని




చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు రాయలసీమలో వేరుశనగ వేసిన రైతులకు పెట్టుబడి కూడా రాని దుస్థితి ఉండేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతుంటే, శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరందించి ఆ సమస్యను పరిష్కరించిన చరిత్ర తమదేనని చెప్పారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలోని జలాశయాలు 94 శాతం నిండాయని, సమర్థవంతమైన నీటి నిర్వహణతో భూగర్భ జలాలు కూడా పెరిగాయని సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో భూగర్భ జలాలను పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివంగత ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల దూరం నీటిని తరలించి, తన నియోజకవర్గమైన కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానని చంద్రబాబు భావోద్వేగంతో ప్రస్తావించారు. రూ. 3,800 కోట్లతో 468 చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడం వల్లే, నాడు ప్రధాని మోదీ సహకారంతో ఆ ప్రాజెక్టు ఈ స్థాయికి వచ్చిందని సీఎం తెలిపారు.

# బొండా ఉమ ప్రశ్నకు అసెంబ్లీలో పవన్ కల్యాణ్ రిప్లయ్...

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలో కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకునే విషయంలో ఏ ఒక్కరినీ లక్ష్యంగా చేసుకోబోమని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే సమయంలో, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై మరీ కఠినంగా వ్యవహరిస్తే చాలా కంపెనీలు మూతపడిపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ అడిగిన ప్రశ్నకు పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అందుబాటులో ఉండడం లేదంటూ బొండా ఉమ చేసిన వ్యాఖ్యలపై పవన్ స్పందించారు. "కాలుష్య నియంత్రణ మండలి అందుబాటులో ఉండదనే మాట సరికాదు. ఆయన తన మాటలు సరిదిద్దుకోవాలేమో తెలియదు కానీ, ఒక్క మాట చెప్పదలచుకున్నాం. కాలుష్య నియంత్రణ మండలి అంటే పరిశ్రమలకు మాత్రమే సంబంధించినది అనుకుంటాం. కానీ ఇది ప్రజలకు కూడా సంబంధించినది. నేను బాధ్యత తీసుకున్నాక, ఎవరు వెళ్లినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంచాం" అని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఉన్న సమస్యలను కూడా పవన్ కల్యాణ్ అంగీకరించారు. బోర్డులో తీవ్రమైన సిబ్బంది కొరత, నిధుల సమస్య ఉందని ఒప్పుకున్నారు. ఈ ఇబ్బందులను సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే సిబ్బంది నియామకాలు చేపట్టి, బోర్డు పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని సభకు హామీ ఇచ్చారు. ఇక, రాంకీ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన విషయంలో ఇప్పటికే చర్యలు తీసుకున్నాం, వారికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశాం" అని తెలిపారు. అయితే, కేవలం ఒక సంస్థనో, ఒక వ్యక్తినో లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చి చెప్పారు. కేవలం వైసీపీకి సంబంధించిన వ్యక్తుల కంపెనీలనే



లక్ష్యంగా చేసుకోకుండా, రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రతి ఒక్కరిపైనా సమానంగా చర్యలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ చర్యల వల్ల పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని కూడా భరోసా ఇచ్చారు.

# మోసం గురూ!


'నమ్మి చెడినవారు లేరురా.. నమ్మక చెడేరురా' అనేది తత్వం. కానీ, నమ్మడమే పెద్ద సమస్యగా తయారైంది. అదేదో సినిమాలో విలన్ పాత్రధారి 'నమ్మితే ద్రోహం చేస్తావా?' అని ఓ అమాయక బకరా అడిగితే, 'నమ్మకపోతే ఎలా ద్రోహం చేస్తానూ' అని గడుసుగా సమాధానమిస్తాడు. అచ్చంగా అలాంటి పాలకులే ఇప్పుడు తెలంగాణకు దాపురించారు. నమ్మకానికి మోసం నీడలా వెంబడించి ఉంటుందని గట్టిగా నమ్మే సీఎం రేవంత్ ఆ సూత్రాన్ని తు.చ. తప్పకుండా ఆచరణలో పెడుతున్నారు. 'ఇది చేస్తాం, అది చేస్తాం, పొడిచేస్తాం, తుడిచేస్తాం' అంటూ ఊదరగొట్టి, అరచేతిలో స్వర్గం చూపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు తడాఖా చూపిస్తున్నారు. ఇలా మోసానికి గురవుతున్నవారిలో చిన్నాపెద్దా, మాన్యులు, సామాన్యులు అనే తేడా లేదు. అన్నివర్గాలకూ వరుస పెట్టి వడ్డిస్తూనే ఉన్నారు. రైతులకు ఎరువుల మోసం.. ఉద్యోగులకు జీతాల మోసం.. ఉద్యోగ విరమణ చేసినవారికి బెనిఫిట్స్ మోసం.. నవవధువుకు తులం బంగారం మోసం.. అవ్వలకు పెంచిన పింఛను మోసం.. పేదల ఇండ్లకు హైడ్రా మోసం.. నిరుద్యోగులకు గ్రూప్ వన్ మోసం.. కాంట్రాక్టు టీచర్లలకు జీతాల కోత మోసం.. ప్రజాస్వామ్యానికి ఫిరాయింపుల మోసం, కాళేశ్వరానికి పడావు మోసం.. ఇలా మోసాల చిట్టా అంతులేకుండా పెరుగుతూనే ఉన్నది. అయితే బుకాయింపులు, కాదంటే దబాయింపులతో ఇన్నాళ్లూ కాలం గడిపారు.సంచీలోని సాకులన్నీ అయిపోయాయి. చేసిన మోసం చెప్తే పోతుందని నమ్ముతారేమో! ఆ మోసాన్ని తామే మడతపేచీల్లో చుట్టి మనముం దే విప్పేస్తారు. ఏం చేస్తారో చేసుకోండి అన్నట్టుగా. గమ్మత్తయిన సంగతి ఏమిటంటే చావుకబురు చల్లగా చెప్పడమనే కళలో సర్కారు పెద్దలు ఆరితేరిపోతున్నారు. మిమ్మల్ని ఫలానా విధంగా మోసం చేశామని వారే గడుసుగా బయటపెట్టుకుంటారు. బదుల సంగతే తీసుకుంటే బడ్జెట్‌లో 98 శాతం టీచర్ల జీతాలకే పోతున్నదని సర్కారు పెద్దే అమాయకంగా సెలవిస్తున్నారు. వంటకు గిలాసెడు బియ్యం ఇచ్చిన అత్త, అన్నమంతా కోడలే తిన్నదన్నట్టు.. విద్యాశాఖలో టీచర్ల జీతాలకే బడ్జెట్ అంతా పోతుందం టున్నారు. మౌలిక సదుపాయాలకు ఇస్తున్నది సున్నా. జీతాలకు ఇచ్చిన ఖర్చు జీతాలకు పోక మిగులుతుందా? ఇది ఉపాధ్యాయులు ఏదో దోచుకుతింటున్నట్టు ప్రచారం చేయడం తప్ప ఇంకేమైనా ఉందా? అధికారంలోకి వచ్చిన కొత్తలోనే సచివాలయంలో



లంకె బిందెలు ఉంటాయనుకుంటే ఖాళీ ఖజానా చేతికి వచ్చిందని సెలవిచ్చిన సంగతి గుర్తుండే ఉంటుంది. పథకాలకే డబ్బులు సరిపోవడం లేదు ఇంక పనులెక్కడ? అంటూనే మూసీ మురికిలో కాసుల వేట కోసం తహతహలాడుతుంటారు. తుమ్మిడిహట్టి అంటూ తుమ్మిందే తుమ్ముతారు. సంపద పెంచడం, నలుగురికీ పంచడం తెలియదు. పోనీ ఉన్నదాంట్లో ఇగురంగా నడుపుతారా అంటే అదీ తెలియదు. కాంగ్రెస్ అంటేనే మోసమని చరిత్ర తెలిసినవారు చెప్తారు. కానీ, ఈ చరిత్రను మరచిపోయి ఏమరుపాటున నమ్మిన జనానికి ఎక్కడ చూస్తే అక్కడ నీవై అన్నట్టుగా నమ్మకద్రోహమే నలుదిశలా ఎదురవుతున్నది. రంకెలు వెగటు పుట్టిస్తున్నాయి. బొంకులు నవ్వు తెప్పిస్తున్నాయి. మాట తప్పెటోళ్లకు, మడమ తిప్పెటోళ్లకు పగ్గాలు చేతికిచ్చి పరేషాన్ అయితున్నది తెలంగాణ నేడు.

# ఉత్తరాన ఓడాకే ఓబీసీలపై కాంగ్రెస్ ప్రేమ!

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (ఓబీసీలు) 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక విప్లవం తీసుకొస్తున్నట్టు పాలకపక్షమైన కాంగ్రెస్ గత కొన్ని మాసాలుగా ప్రచారం చేసుకుంటున్నది. త్వరలో జరగనున్న పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీలకు కోటా పెంచడం చరిత్రాత్మక నిర్ణయంగా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ ముమ్మరం చేసింది. అయితే, తెలుగునాటఉమ్మడి ఏపీలో, తెలంగాణలో పాలకపక్షంగా హస్తం పార్టీ ఉన్నప్పుడు ఓబీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం చేసింది ఎంత? అని పరిశీలిస్తే దాని పని ఆచరణలో కనపడదని, అది మాటలకే పరిమితమని తేలిపోతుంది. ఉమ్మడి ఏపీలో 1956 నవంబర్ ఒకటి నుంచి 1983 జనవరి వరకూ అంటే 26 ఏండ్లకు పైగా సాగిన పాలనలో గాని, 1989 డిసెంబర్ తర్వాత తెలంగాణ ఆవిర్భావం వరకూ (2014 జూన్) కొనసాగిన దాదాపు పదిహేను సంవత్సరాల పాలనలో గాని కాంగ్రెస్ ఎన్నడూ ఏ ఒక్క బీసీ నాయకుడికీ ముఖ్యమంత్రి పదవిని అప్పగించలేదు. దాదాపు నాలుగు దశాబ్దాల తన పాలనలో ఉమ్మడి ఏపీలో ఏ దశలోనూ వెనుకబడిన వర్గాల నేతకు కాంగ్రెస్ తరఫున సీఎం పదవి ఇవ్వాలనే ప్రతిపాదన రానే లేదు. ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ మంత్రివర్గాల్లో సైతం బీసీలకు నామమాత్రపు ప్రాతినిధ్యమే ఉండేదని, వారికి కీలక మంత్రిత్వ శాఖలు ఇవ్వనే లేదని గత చరిత్రను పరిశీలిస్తే ఎవరికైనా అర్థమవుతుంది. అంతేకాదు, ఒకవేళ తమ మాటలకు క్యాబినెట్‌లో తగినంత విలువ లేదని బీసీ వర్గానికి చెందిన మంత్రి ఎవరైనా బాహాటంగా ప్రకటిస్తే'బీసీలా? వంకాయలా?' అంటూ కాంగ్రెస్‌లో అగ్రకులానికి చెందిన నేతలు ఎగతాళి చేయడం 19891994 మధ్య సాగిన కాంగ్రెస్ ఏలుబడిలో తెలుగు ప్రజలు చూశారు. అలాగే, ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ మంత్రివర్గాల్లో హోం, రెవెన్యూ, ఆర్థికం వంటి కీలక శాఖలను ఓబీసీ మంత్రులకు కేటాయించిన సందర్భాలూ చాలా తక్కువ. ఉమ్మడి ఏపీలో కోస్తా, రాయలసీమ జిల్లాలతో పోల్చితే బలమైన బీసీ నాయకులు తెలంగాణ ప్రాంతంలో ఉండేవారు. నాటి పాలకపక్షమైన కాంగ్రెస్‌లో చాలామంది చదువుకున్న, పలుకుబడి ఉన్న బీసీ నేతలు తెలంగాణలో మాత్రమే ఎక్కువ కనిపించేవారు. కానీ, ఏపీ ఆవిర్భావం జరిగిన 1956 నవంబర్ నుంచి 1971 సెప్టెంబర్ 30 వరకూ ముగ్గురు పూర్వ ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నేతలు నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి రాజ్యమేలారు. వారిలో బీసీలెవరూ లేరనేది తెలిసిన విషయమే. అగ్రకులానికి చెందిన నేతల మధ్య ముఖ్యమంత్రి పదవి విషయంలో అంగీకారం కుదరకపోవడం వల్లనే దళితుడైన సంజీవయ్యను సీఎం గద్దెపై కాంగ్రెస్ కూర్చోబెట్టిందనేది కూడా తిరుగులేని వాస్తవం. తొలి దశ తెలంగాణ ఉద్యమాన్ని హింసాత్మక చర్యల ద్వారా అణచివేసిన కాసు బ్రహ్మానందరెడ్డిని 1971 సెప్టెంబర్ చివర్లో పదవి నుంచి కాంగ్రెస్ అధిష్ఠానం తొలగించింది.



అప్పుడు కూడా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని తెలంగాణ, ఆంధ్ర ప్రాంత బీసీ నేతలకు ఇచ్చే విషయాన్ని కాంగ్రెస్ నాయకత్వం కనీసం పరిశీలించలేదు. నాటి ప్రధాని, తిరుగులేని కాంగ్రెస్ నాయకురాలు ఇందిరాగాంధీ ఉత్తరాదిన కొన్ని చోట్ల బీసీ నాయకులకు కొద్ది మాసాలపాటు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇచ్చారు గానీ, తెలుగు రాష్ట్రంలో ఎందుకో మరి అంతటి సాహసం చేయలేదు. 1978 అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ముఖ్యమంత్రి పదవికి (కాంగ్రెస్ శాసనసభాపక్షంసీఎల్పీ నాయకత్వం) నాటి పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డితో తెలంగాణ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ బీసీ నేత ఒకరు (జి.రాజారామ్) పోటీ పడినప్పటికీ ఇందిరమ్మ అప్పుడు వెనుకబడిన కులానికి చెందిన నాయకుడికి సీఎం అయ్యే అవకాశం ఇవ్వనే లేదు. ఓబీసీలకు అధికారంలో తగినంత వాటా, బీసీలకు రాజ్యాధికారం అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నుంచి తెలంగాణలో చోటామోటా నాయకుల వరకూ నేడు పదే పదే మాట్లాడటాన్ని చూస్తున్నాం. అయితే, నలుగురు నేతలకు సీఎం అయ్యే అవకాశం ఇచ్చిన 19781983 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి పదవిని బీసీ నాయకుడికి ఇచ్చే విషయం కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలనకు సైతం రాకపోవడం భారత గ్రాండ్ ఓల్డ్ పార్టీ (జీఓపీ)గా ప్రసిద్ధికెక్కిన జాతీయ రాజకీయపక్షం స్వభావానికి, సామాజిక న్యాయసూత్రాల పట్ల దానికున్న 'అంకితభావాని'కి అద్దం పడుతున్నది. ఏ సామాజికవర్గానికైనా జనాభాలో దాని పరిమాణానికి అనుగుణంగా వనరులు, ఉపాధి వంటి విషయాల్లో వాటా ఇవ్వాలని గత కొన్ని మాసాలుగా లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ 'గొంతెత్తి ప్రచారం' చేస్తున్నారు. మరి ఈ లెక్కన ఉమ్మడి ఏపీలో బీసీల జనాభా నలభై శాతానికి పైగా ఉంటుందనే అంచనా గత 75 ఏండ్లుగా ఉంది. అయినా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల సీట్లలో బీసీ రిజర్వేషన్లను కనీసం 35 శాతానికి పెంచడానికి ఏ ముఖ్యమంత్రి కూడా ప్రయత్నించలేదు. కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఈ దిశగా ఏపీ సర్కారును నడిపించలేదు. 1985లో టీడీపీ స్థాపకుడు ఎన్.టి.రామారావు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఓబీసీ రిజర్వేషన్లను 29 నుంచి 44 శాతానికి పెంచినప్పుడు కాంగ్రెస్ ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించలేదు. అంతటితో ఆగకుండా బీసీ కోటా పెంపునకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి పరోక్షంగా సాయమందించింది. అప్పుడు భారత జాతీయ కాంగ్రెస్ దృష్టిలో ఓబీసీలు కేవలం ఓటర్లే తప్ప సాధికారతకు అర్హులైన ప్రజలు కానేకాదు. రాజ్యాధికారంలో వెనుకబడిన తరగతులవారికి తగిన వాటా ఇవ్వాలంటూ ఈ మధ్య పదే పదే చెప్తున్న కాంగ్రెస్‌కు ఉమ్మడి ఏపీలో బీసీ కోటా పెంచడం సబబేనన్న ఆలోచన రాలేదు. వెనుకబడిన కులాలపై రాహుల్ లేదా కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ప్రేమ పొంగిపొర్లి పోవడానికి కారణాలు లేకపోలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో ముఖ్యంగా జనాభా రీత్యా అతిపెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌ల్లో కాంగ్రెస్ అధికారాన్ని మూడున్నర దశాబ్దాల క్రితమే శాశ్వతంగా కోల్పోయింది. అత్యధిక లోక్‌సభ స్థానాలున్న యూపీలో 1989 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాలేదు. లోక్‌సభతో పాటు శాసనసభకు జరిగిన ఈ ఎన్నికల నాటి సీఎం నారాయణ్ దత్ తివారీయే కాంగ్రెస్ చివరి ముఖ్యమంత్రి. ఆ తర్వాత జరిగిన 8 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం 50 సీట్లు రాలేదు. బీసీల జనాభా గణనీయంగా ఉన్న ఈ హిందీ రాష్ట్రంలో బీసీలు 1990ల నుంచి కాంగ్రెస్‌కు శాశ్వతంగా దూరమయ్యారని తర్వాత జరిగిన వివిధ ఎన్నికల ఫలితాల గణాంకాలే చెప్తున్నాయి. అలాగే మరో కీలక హిందీ రాష్ట్రం బీహార్‌లో కాంగ్రెస్ చివరి ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా. 1990 ఫిబ్రవరిలో జరిగిన బీహార్ శాసనసభ ఎన్నికల్లో మిశ్రా నాయకత్వంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో విజయం సాధించలేదు. 1995 నుంచీ జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు దక్కిన సీట్లు 50 కంటే తక్కువే. మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ నాయకత్వంలో జనతాదళ్ నుంచి ఆర్జేడీ అవతరించిన కొన్నేండ్లకు మాత్రమే కాంగ్రెస్‌కు ఆయన భార్య రాబ్డీ దేవి క్యాబినెట్‌లో రెండు, మూడు మంత్రి పదవులు దక్కాయి. తర్వాత బీహార్‌లో ఆర్జేడీ, జేడీయూ కలిసి ఉం డగా ఏర్పడిన సంకీర్ణాల్లో కాంగ్రెస్ జూనియర్ భాగస్వామిగా ఉంది. ఇలా దాదాపు నాలుగున్నర దశాబ్దాల కాలంలో యూపీ, బీహార్‌లలో ముఖ్యమంత్రి పీఠానికి కాంగ్రెస్ దూరమయ్యాక రాహుల్‌గాంధీ ఇప్పుడు తెలివిగా ఓబీసీ నామజపం ప్రారంభించారు. అదేమార్గంలో ముందుకుసాగి ఓబీసీలను ఆకట్టుకోవడానికి

## మెడికల్ కళాశాలల

# ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించాలి...

### వైఎస్ఆర్ సీపీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజేశ్వర్ రెడ్డి డిమాండ్...




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని వైఎస్ఆర్ సీపీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. అటువంటిది గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే 5 కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పూర్తి చేస్తే, మాజీ సీఎం జగన కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశ్యంతో ప్రైవేటుకు కట్టబెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గమని విమర్శించారు.మదనపల్లె మెడికల్ కళాశాలను 95 ఎకరాలలో నిర్మాణ పనులు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయన్నారు. యధావిధిగా నిర్మాణపు పనులు కొనసాగించి ఉంటే ఈ సమయానికి నిర్మాణ పనులుపూర్తయ్యేవన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి వైఎస్ఆర్సిపి పార్టీ ధర్నాలు,నిరసనలు చేస్తుంటే కేసులు పెట్టడం, హౌస్ అరెస్ట్ చేయడం చాలా దారుణమని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడి స్తారనే స్పష్టత లేదన్నారు. వైద్య విద్య అభ్యసించాలన్న కలపై కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు మానుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే వైఎస్సార్ సీపీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు.అయితే వాస్తవాలను కూటమి ప్రభుత్వం విస్మరించి గోబెల్స్ ప్రచారం చేస్తోందన్నారు.

## నూతన ఎస్పీ సెల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలసిన - ఇనామ్



కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ని ఎన్.ఎస్.యు.ఐ. కడప నగర అధ్యక్షులు షేక్ ఇనామ్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో ప్రజాస్వామ్యానికి (డెమోక్రసీ) ప్రమాదంలో ఉందని, దానిని కాపాడతారని కోరుకుంటూ అలాగే కడప నగరంలో ఉన్న విద్యార్థుల హక్కుల కోసం చేసే కార్యక్రమాలలో తోడుగా ఉండాలని ఎన్.ఎస్.యు.ఐ. కడప నగర అధ్యక్షులు ఇనామ్ ఎస్పీని కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులను కులం పేరుతో దుర్భాషలాడిన వ్యక్తులపై ఎస్సీ కేసు నమోదు చేయాలి.



పామిడి **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** పట్టణంలోని మంజూరు టాకీస్ కాలనీలో గల రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆదినారాయణ, ఆయన కుమారుడు హరికృష్ణ ఇద్దరూ వారి ఇంటికి వద్ద గల డ్రైనేజీని పారశుద్ధ కార్మికులు శుభ్రపరుస్తూ ఉండగా కులం పేరుతో దుర్భాషలాడుతూ మావృత్తికి ఆటంకం కల్పిస్తూ కొట్టాడని స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ కు ఫిర్యాదు చేశారు.



ఎంతో అంకితభావంతో పంచాయతీ కార్మికులు డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ఉండగా వారిపై దుర్భాషలాడి వారిపై దాడి చేయడం సోషనీయమని దళిత ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కార్మికులకు మద్దతుగా స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ఎద్దులపల్లి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు సాకే ఓబులేష్, మండ్లరాజు, సుధీర్ మధు విజయ్ తదితర నాయకులు మాట్లాడుతూ స్థానిక పోలీసులు ఆదినారాయణ ఆయన కుమారుడు హరికృష్ణలపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు,తోపాటు దాడి కేసు, నమోదు చేయాలని లేని యెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ర్యాలీలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు లాంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపకపోతే సోమవారం నుంచి నిరాహార దీక్షకు కూర్చుంటామని తెలిపారు

## అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులకు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహం అందించడం, ఆరోగ్యమే మహా భాగ్యం మెడికల్ ఆఫీసర్ ప్రియాంక



కమలాపురం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే మహా భాగ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాసం నిర్వహిస్తోందని యూ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం స్థానిక 3వ వార్డు సచివాయలంలో ఆ సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులకు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహం అందించడం, చిన్నారులకు అన్న ప్రాసనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 16 వరకు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకే పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు గర్భం దాల్చిన తర్వాత క్రమం తప్పకుండా వైద్య సేవలు పొందాలని ఆమె సూచించారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా పోస్టులు అమ్ముకున్న ఆర్ సి ఎం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి....


### మంత్రి నారా లోకేష్ ఆర్ సి ఎం లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి...

### జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అదనపు కార్యదర్శి పి. కృష్ణ మూర్తి....



కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆర్.సి.యం ఎయిడెడ్ పాఠశాలలలో జరిగిన అక్రమ పద్ధతిలో పొందిన ప్రతి ఉపాధ్యాయ పోస్టును రద్దు చేయాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఫోరమ్ (ఎన్ హెచ్ ఆర్ పి ) రాష్ట్ర అదనపు కార్యదర్శి పి. కృష్ణ మూర్తి రాష్ట్ర,జిల్లా విద్యాశాఖ అధికారులు కోరారు.ఈ సందర్భంగా (ఎన్ఎస్ఆర్పి) ఫోరమ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆర్ సి ఎం లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఎస్సార్లను వెంటనే రిమూవ్ చేయాలని, టెట్ క్వాలిపై లేకున్నా బీసీసీ కులానికి చెందిన వారని కాకుండా ఎస్సీ కులంలో పుట్టి ఎస్సీ కులంలో చదివి బీసీసీ క్రింద ప్రభుత్వ ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను పొందడం జరిగింది. ఆర్.సి.యం ఉమ్మడి కడప జిల్లాకు సంబంధించిన విద్యాసంస్థలలో 24 మంది ప్రభుత్వ ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను వారి ఎస్ ఆర్ లను రద్దుచేసి తిరిగి ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కోట్ల రూపాయలకు తెరలిపిన ఆర్.సి.యం డీజిఎం జాన్స్ చిట్టూరిపై మరి కొంతమంది బిషప్ హౌస్ ఫాదర్ లపై పోలీసు కంప్లైంట్ ద్వారా అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేస్తూ ఆర్సియంలో పనిచేసిన నిరుద్యోగులైన క్రిస్టియన్ కి సంబంధించిన అర్హులైన అభ్యర్థులకు ఈ పోస్టుల ద్వారా న్యాయం చేస్తూ తిరిగి ఎగ్జామ్స్ ద్వారా డీఎస్సీ ద్వారా ఈ పోస్టులను కేటాయించాలని, ఈ అక్రమాలకు సంబంధించిన ఫైలులను జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాటుచేసిన త్రీ మెన్ కమిటీకి రికార్డులను అందజేయడం తెలిపారు.

# హౌసింగ్ కాలనీ నిర్మాణాలు సకాలం లో పూర్తి అవ్వకపోవడానికి కారణం టీడీపీ నాయకులే






పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి నిజాలు తెలుసుకొని మాట్లాడాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి హౌసింగ్ కాలనీ నిర్మాణాలు ప్రారంభించే నాటి ముందు రోజు అనగా 2020 డిసెంబర్ 24 వ తేదీ కోర్టులో కేసు వేసి దాదాపు ఏడాది పాటు ఆలస్యం చేసిన దుర్మార్గపు ఆలోచన తెలుగుదేశం పార్టీదే దాదాపు కొత్త ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లించకపోవడం తో రాక్రీట్ సంస్థ కోర్టుకు వెళ్ళింది అని కూటమి ప్రభుత్వం నిర్వాకం వలనే హౌసింగ్ నిర్మాణాలపై ఎటువంటి పురోగతి కనిపించలేదు లబ్ధిదారుని వాటా క్రింద ప్రజల నుంచి సేకరించిన 35000 రూపాయలు మునిసిపల్ కమీషనర్ ఖాతాలో ఉందని, దాని వివరాలు కమీషనర్ ద్వారానే పత్రిక పరంగా ప్రజలకు తెలియచేస్తారని, ప్రజలకు పలు కాలనీ లు నిర్మించి వేల సంఖ్యలో గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబం దే ప్రజల సొమ్ము ను తినే సంప్రదాయం మా పార్టీ కి లేదని కదిరి కి వెళ్లే మార్గం లో టిడ్కో గృహాలు అంటూ కేవలం గుంతలు త్రవ్వి 20 వేల రూపాయలు సేకరించి ప్రజలను మోసం చేసిన ఘనత టీడీపీ వారిదే, ఆ లబ్ధిదారులకు తిరిగి డబ్బు చెల్లించింది కూడా జగన్ మోహన్ రెడ్డి గారి హయాం లోనే అని గుర్తు చేశారు దాదాపు 1600 ఇళ్లు పూర్తి అయ్యిన కూడా ప్రాథమిక అవసరాలకు మౌళిక సదుపాయాల కు నిధులు లేక పోవడంతో పేదలు నూతన గృహాల్లో చేరలేక ఇబ్బందులు పడుతున్నారు దాదాపు 90 కోట్లతో మౌలిక సదుపాయాలు విద్యుత్, నీటి సదుపాయాలు, రోడ్లు ప్రతి ఇంటికి యూజిడి వ్యవస్థ కోసం జగన్ మోహన్ రెడ్డి దాదాపు 90 కోట్లు ఖర్చు చేస్తే కేవలం హౌసింగ్ కాలనీ లో యూజీడి నుంచి వ్యర్థాలు ఎస్టీపీ లోకి పంపించే వ్యవస్థ కోసం 24 కోట్లు అవసరం అవుతాయి అని అది కూడా కూటమి ప్రభుత్వం చేయలేక కల్లబొల్లి మాటలు చెప్పుతూ రాక్రీట్ సంస్థ పై మరొకరి పై ఆరోపణలు చేయడం దిక్కుమాలిన చర్య అని ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా పులివెందుల ప్రాంతానికి విదల్చలేని చంద్రబాబు ప్రభుత్వం లో కేవలం ప్రజల్లో గుర్తింపు కోసం బీటెక్ రవి అన్నింటికీ ఒకటే మందు అన్నట్లు ప్రతి ఒకదానికి వైసీపీ ప్రభుత్వం కారణం అంటూ విమర్శలు చేయడం అలవాటు గా మారిందని బీటెక్ రవి కి చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు నుంచి పులివెందుల హౌసింగ్ కాలనీ లో ఆగిపోయిన మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని తరువాతవిమర్శలు చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేసారు ఇకపోతే జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన వైద్య కళాశాల కు జాతీయ వైద్య కమిషన్ 50 సీట్లు మంజూరు చేస్తే దాన్ని తిరస్కరించమని లేఖ పంపి పేదల కడుపు కొడుతున్న అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వైద్య కళాశాల లో ఆసుపత్రి ప్రధాన భాగమని , మెడికల్ కళాశాల గురించి బేసిక్స్ తెలుసుకుని బీటెక్ రవి మాట్లాడితే బాగుంటుంది అని నిబంధనల మేరకే జిల్లా కలెక్టర్ నేతృత్వం లో కమిటీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేశారని, అర్హత లేకుండా ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని నువ్వు చెప్పినట్లు ఒకే కుటుంబం లో భార్య భర్త కు ఉద్యోగం వచ్చినట్టు నిరూపిస్తే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని సవాల్ విసిరారు కార్యక్రమం , వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల లబ్ధి అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా అందించాలి

### బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

### మాతా శిశు సంరక్షణ – పోషణ్ అభియాన్ అమలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పక్కాగా జరగాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురము, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పేద ప్రజలకు అందాల్సిన లబ్ది అర్హులైన వారికి తప్పకుండా అందాలని, బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ చర్యలు తీసుకోవాలని, మాల్ న్యూట్రిషన్, పోషకాహార లోపం లేకుండా ఉండేలా మాతా శిశు సంరక్షణ ఉండేలా పోషన్ అభియాన్ నిర్దేశిత లక్ష్యాలు అమలు అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ మరియు విద్యా శాఖలతో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి భూమి కోసం దరఖాస్తు చేసుకున్న 35 మంది మాజీ సైనికులకు అర్హత మేరకు వ్యవసాయ సాగు భూమి పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు సమన్వయంతో పని చేసి అంగన్వాడీ కేంద్రాలను దగ్గరలోని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నవి మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను తెలపాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉంటే పనిచేసేలా సంబంధిత ఏజెన్సీకి తెలిపి చర్యలు సత్వరమే తీసుకోవాలని, పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. పీఎం శ్రీ సంబంధించి 44 పాఠశాలలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ సత్వరమే తయారు కావాలన్నారు. ఆ మేరకు పనులు చేపట్టాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో, కేజీబీవీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. అవసరం మేరకు పంచాయతీ నుండి పారిశుధ్యానికి సంబంధించి సపోర్ట్ చేస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామ స్థాయి వరకు సేవలు పక్కాగా అందాలని, పోషన్ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసే వివరాలు వాస్తవికంగా ఉండాలని, పోషకాహార లోపంతో ఉన్న మాల్ న్యూట్రిషన్ పిల్లలు, బరువు తక్కువ గల పిల్లలు వంటి వివరాలు, వారికి అందిస్తున్న సపోర్ట్, తీసుకోవాల్సిన చర్యలు, ప్రోగ్రెస్ తదితరాలు చేపట్టాలని, నిర్దేశిత ప్రొఫార్మాలో సిడిపిఓ, సూపర్వైజర్లు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి అర్చన, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సెల్ కె నచ్చికేత్ విశ్వనాథ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** కడప జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సెల్కే నచికేత విశ్వనాధ్ ను ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి. విజయ, మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి మొక్కను బహుకరించి ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీగా వచ్చిన సెల్ కె నచ్కేత్ విశ్వనాథ్ కడప జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించాలని కోరారు. జిల్లా ప్రజల మనలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగూర్ జోసెఫ్, పి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి సశక్త్ పరిఅభియాన్...



కనేకల్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని జక్కలవడికి గ్రామం లో డా. మల్లీశ్వరి మేడం ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఇందులో భాగంగా మహిళల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం అందరికీ పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, మరియు రిఫరల్ సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించి వారిని కూడా స్క్రీనింగ్ చేయించు కోవలసిందిగా ప్రోత్సహిస్తామని ఈ వైద్య శిభిరం ద్వార తెలియజేయడం జరిగింది మరియు బి పి డయాబెటిక్ వ్యాధిగ్రస్తులను పరిక్షల ద్వారా గుర్తించి తగిన మందులను ఉచితంగా ఇవ్వడం, మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్స మరియు గర్భవతులను పరీక్షించి సరైన పోషక ఆహారం ఆవశ్యకత గురించి గర్భకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్తహీనత గల వారికి చికిత్సలు చేయడం, మరియు గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డ్స్ అందజేయడం, పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం, యుక్త వయసు బాలికలకు, మరియు మహిళలకు బహిష్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమం లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగనా సిబ్బంది మరియు సచివాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం మద్యం ధ్వంసం...



కణేకల్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** కణేకల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లో శుక్రవారం రోజున ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనంతపురం వారి ఆధ్వర్యంలో వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలంపాట వేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. ఉమా బాయి మాట్లాడుతూ గతంలో వివిధ మద్యం కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించామని.వేలం ప్రక్రియలో మొత్తం ?1,14,500/- రూపాయలు లభించగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు చలాన్ రూపంలో జమ చేయడం జరిగిందని. అలాగే వివిధ మద్యం కేసులలో పట్టుబడిన డ్యూటీ పేడ్ లిక్కర్, నాన్ డ్యూటీ పేడ్ లిక్కర్ మరియు ఐడి లిక్కర్ కలిపి మొత్తం 63.65 లీటర్లు (దాదాపు ?30,000/- రూపాయల విలువైనవి) మద్యాన్ని ధ్వంసం చేయబడినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. ఉమా బాయి మాట్లాడుతూ, మద్యం కేసులపై కఠిన చర్యలు కొనసాగుతాయని, పట్టుబడిన వాహనాలు మరియు మద్యం సరుకు చట్టపరమైన విధానాల ప్రకారం వేలం వేయడం లేదా ధ్వంసం చేయడం జరుగుతుందని తెలిపారు.



## స్వస్థ నారి సశక్త్ పరిఅభియాన్...



కనేకల్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని జక్కలవడికి గ్రామం లో డా. మల్లీశ్వరి మేడం ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఇందులో భాగంగా మహిళల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం అందరికీ పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, మరియు రిఫరల్ సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించి వారిని కూడా స్క్రీనింగ్ చేయించు కోవలసిందిగా ప్రోత్సహిస్తామని ఈ వైద్య శిభిరం ద్వార తెలియజేయడం జరిగింది మరియు బి పి డయాబెటిక్ వ్యాధిగ్రస్తులను పరిక్షల ద్వారా గుర్తించి తగిన మందులను ఉచితంగా ఇవ్వడం, మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్స మరియు గర్భవతులను పరీక్షించి సరైన పోషక ఆహారం ఆవశ్యకత గురించి గర్భకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్తహీనత గల వారికి చికిత్సలు చేయడం, మరియు గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డ్స్ అందజేయడం, పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం, యుక్త వయసు బాలికలకు, మరియు మహిళలకు బహిష్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమం లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగనా సిబ్బంది మరియు సచివాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించినట్టుగా ఉంది చంద్రబాబు తీరు.

### చంద్రబాబు మాత్రం నాదారి నాదే అన్నట్లు ముందుకెళ్తున్నారు

### రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

### వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి




కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించినట్టుగా ఉంది చంద్రబాబు తీరు. అని కమలాపురం వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని కానీ చంద్రబాబు మాత్రం నాదారి నాదే అన్నట్లు ముందుకెళ్తున్నారు. చంద్రబాబు ధనమాన ప్రాణాల కాపాడతానని అధికారంలోకి వచ్చారన్నారు. అలాగే సంపాదనతో తన పెట్టి నిండితే చాలు అన్నట్టుగా పాలన సాగిస్తున్నారు.50 ఎకరాల మెడికల్ కాలేజీ లను పప్పులు, బెల్లాల కింద ప్రైవేటుకు అప్ప చెబుతున్నారు. ఐదు ఎకరాల్లో మెడికల్ కాలేజీని నిర్వహిస్తే నష్టాలు వస్తాయని పీపీపీ కింద ప్రైవేటు కట్టబెడుతున్నారు అని అన్నారు. మరి అలాంటప్పుడు 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న రాజధానిని ఎలా ఏర్పాటు చేస్తారో ప్రజలు ఆలోచించాలి.అనారోగ్యంతో బాధపడుతున్న కొడుకుకు చికిత్స చేయించలేక ఓ తండ్రి గొంతు నిలిపి చంపిన సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నందుకు సీఎం చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి. వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు అనుగుణంగా ఆస్పత్రులు నిర్మించారు. పల్లె క్లినిక్లు, ఆరోగ్యశ్రీ, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వంటి విధానాలతో జగన్ ఇంటింటికి వైద్యాన్ని అందించారు.చంద్రబాబు మాత్రం వీటిని అమలు చేయలేక ప్రవేటుకు అప్పగించాలని చూస్తున్నారు. తాగునీరు, సాగునీరు, స్టేట్ హైవేలు ప్రైవేటీకరణ చేస్తున్నారు. కానీ చివరకు భారతదేశంలోనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే అది కూడా పిపిపి కే కట్టబెడుతున్నారు. అన్ని ప్రైవేటుపరం చేస్తున్నప్పుడు సీఎం గా చంద్రబాబు ఉండడం ఎందుకని అన్నారు. చంద్రబాబును పాతాళంలోకి తొక్కడం ఖాయం. అని అన్నారు కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు తుంగలోకి తొక్కుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలి....

అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** సమాజంలో ఉన్న సంపన్న కుటుంబాలు పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని రాష్ట్ర అర్థ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ బసవరాజు కోరారు. అలాగే క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగసిబ్బంది కృషి చేయాలని తెలిపారు. శుక్రవారం ఉదయం అనంతపురంలోని జె.ఎ.న్. టి. యూ ఎన్టీఆర్ఆడిటోరియంలో జిల్లాప్రణాళికశాఖఆధ్వర్యంలో ఇదివరకే ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పి -4 కార్యక్రమంపై అవగాహన శిక్షణకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ నుండి ప్రత్యేకఆహ్వానితులుగా రాష్ట్ర అర్ధ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ ,బసవరాజు, కె.పి.ఎం.జి ప్రతినిధి సందీప్ సమల్ పాల్గొని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ బసవరాజు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పి-4 మోడల్ సర్వేను నిర్వహించి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వాళ్లను గుర్తించి వారిని ఉన్నతంగా స్థిరపడే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే ఇందులో భాగంగాఅర్హులకు ప్రభుత్వపథకాలుఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు ,సచివాలయ సిబ్బంది పి- 4 ( ప్రభుత్వ, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్ ) కార్యక్రమంను విజయవంతం చేయుటకుబాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ శిక్షణ పొందిన వారందరూ మండల స్థాయిలో పి- 4 ముఖ్య ఉద్దేశం విధానం అయిన సమాజంలోని సంపన్న కుటుంబాలు పేద కుటుంబాలకు మద్దతు ఇవ్వడం దీనిలో భాగంగా సమృద్ధి ఉన్న కుటుంబాలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చు అనే విషయాలను అవగాహన కల్పించి సత్ఫలితాలు సాధించాలని కోరారు.






సమాజంలో సంపదలో ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 10 శాతం మంది అట్టడుగున్న వారిలో 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవాల్సిఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఒత్తిళ్లు లేవని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సంపదలో ఉన్నత స్థితిలో ఉన్నవారు సహకరించాలని జాయింట్ డైరెక్టర్ కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను గ్రామ, వార్డు ,సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆర్థిక స్తోమత కలిగిన వారికి విస్తృతంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అట్టడుగులో ఉన్న పేదల సాధికారత కోసమే ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక వినూత్నంగా ఈ కార్యక్రమం అమలు చేసి 20 29 నాటికి పేదరిక నిర్మూలనే ప్రభుత్వలక్ష్యంగాకొనసాగుతున్నట్లు తెలిపారు. గత మార్చి 30న ఉగాది పండుగ పర్వదినమున రాష్ట్ర ముఖ్యమంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 30 లక్షల మంది నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు 21 లక్షల నిరుపేద కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మార్గదర్శలకు మరియు బంగారు కుటుంబాలకు వారధిగా సేవలందించాలని తెలిపారు. ఇందులో వారికి కేటాయించిన క్లస్టర్లలో దాదాపు 40 కుటుంబాలను సమన్వయం చేసుకుంటూ వారిచ్చే ప్రోత్సాహ సహకారాలు బంగారు కుటుంబాలకు అందే విధంగా, అలాగే బంగారు కుటుంబాలు సంతృప్తి చెందే విధంగా కృషి చేయాలని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల సహాయంతో ఈ పథకం అమలు చేయబడుతుందని ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు ధనిక వ్యక్తులు సామాజిక సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా యువతలో నైపుణ్య అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడే అవకాశం ఉంటుందన్నారు.దీనికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు సర్వే ద్వారా...... గుర్తించడం జరిగిందని ఇందులో...... నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక శాఖ ఎస్ ఓ గిరిధర్ , తాతిరెడ్డి , నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- : పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు**

**ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** జిల్లాలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు. ఆర్.అండ్.బి శాఖ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారుల గురించి ఎస్ఈ వివరించారు. జాతీయ రహదారి ఎన్.హెచ్44, ఎన్.హెచ్42, ఎన్.హెచ్544డి, ఎన్.హెచ్544డిడి మరియు ముఖ్యమైన రహదారుల గురించి తెలిపారు. ఆర్.అండ్.బి పరిధిలో మంజూరైన ఎండిఆర్ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసిరోడ్లు, బిటిరోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టడం జరుగుతోందని, ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరైన పనులు పూర్తి చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పిఎంజిఎస్వై 1 మరియు 3 కింద చేపట్టిన బ్రిడ్జిలు, రోడ్డు పనులు, మిగిలిపోయిన బ్రిడ్జిల పనుల్లో పురోగతి తీసుకురావాలన్నారు. కాంట్రాక్టర్లకు అవసరమైన సహకారం అందించి పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్, పిఎంజిఎస్వై, ఎంపీ ల్యాడ్స్, 15వ ఫైనాన్స్, డిఎంఎఫ్ పనులకు సంబంధించి మొదలుకాని పనులు ఉండడానికి వీలు లేదని, ఎప్పటికప్పుడు పురోగతి రావాలని, బిల్లులు పెండింగ్ ఉండరాదన్నారు. పనులను వారానికొకసారి మానిటర్ చేయాలని, వచ్చే సమావేశానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 798 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 410 పనులు పూర్తి కాగా, 354 పనులు పురోగతిలో ఉండగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. డిఎంఎఫ్ గ్రాంట్ కింద, ఉపాధి హామీ కింద చేపట్టిన సిసి ఓపెన్ డ్రైన్ సిస్టం పనులు మొదలుకానివి మొదలు పెట్టాలని ఆదేశించారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎంఎస్ఐడిసి) పరిధిలో నాబార్డ్ కింద చేపట్టిన సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, మెడికల్ కళాశాల విస్తరణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలన్నారు. సమగ్ర శిక్ష కింద కేజీబీవీలలో చేపడుతున్న డార్మెటరీ పనులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పీఎంశ్రీ కింద జిల్లాలో 42 పాఠశాలలు ఉండగా, ఆయా పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. పబ్లిక్ హెల్త్ కింద అమృత్ 1లో భాగంగా చేపడుతున్న తాడిపత్రి, గుంతకల్లు వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ ల కింద వేగవంతంగా పనులను పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి వచ్చే వారంలో సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. హౌసింగ్ శాఖ కింద అక్టోబర్ 2వతేదీ నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతివారం లక్ష్యం నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. టిడ్కో పరిధిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, ఇళ్లలో మౌలిక వసతులు కల్పించడం చేపట్టాలని, ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఎన్.హెచ్ పిడి తరుణ్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, టిడ్కో ఈఈ సుధారాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి



**ప్రభుత్వ సేవలపై ప్రజల సానుకూల అవగాహన పెరగాలి**

**గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలి.**

**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాదు-**

పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** జిల్లాలో మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి విజయవంతం చేయాలని... గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్స్, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులతో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర, సీజనల్ వ్యాధులు, చెత్త సేకరణ, హౌస్ హోల్డ్ సర్వీసెస్, బయోమెట్రిక్ హాజరు, వ్యవసాయం తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశుద్ధ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి, విరివిగా మొక్కలు నాటాలని, పచ్చదనం లాభాల గురించి తెలపాలన్నారు. స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేలా ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి మెయింటెనెన్స్ బాధ్యత ఇవ్వాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో మండల అధికారులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని చెప్పారు. జిల్లాలో విరివిగా మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. పది లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రజా ప్రతినిధులను, అధికారులను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను, భాగస్వామ్యం చేసి పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో తప్పక ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. ఇందులో ప్రజల నుండి మంచి స్పందన వచ్చే విధంగా ఉండాలని అన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాధులు ఉన్నాయో నివేదికలు పంపాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ సేవలలో ఉద్యోగులు ప్రతి అంశంలోనూ వ్యక్తిగత శ్రద్ధ వహించి సేవలందించాలని చెప్పారు. వందశాతం మేర ప్రజల నుండి సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క పారామీటర్స్ లో ముందుండాలని అన్నారు. ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని అన్నారు. హౌస్ హోల్డ్ సర్వీసెస్ అంశములో నాణ్యతగా పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. తప్పులు లేని వివరాలు ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఈ పి టి ఎస్ యాప్లో 100 శాతం అందరూ అధికారులు నమోదు చేయాలని అన్నారు. యూరియా ఎంత నిల్వ ఉందని , ఎంత మేర పంపిణీ చేసారు, ఏరోజుకు ఆరోజు డేటా పక్కాగా నిర్వహించాలన్నారు. రైతులకు స్లాట్ పద్ధతిలో టోకెన్ ద్వారా సమయము తెలిపే పంపిణీ చేయాలన్నారు. యూరియా ఎంత అవసరమో ఆమెరకు ఇండెంట్ సరి చేసుకొని యూరియా కొరతను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ సమత, జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, అటవీ శాఖ అధికారి చక్రపాణి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయేంద్ర ప్రసాద్ తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి పి విధానంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరం

వైఎస్ఆర్సిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్వహణ విషయంలో తీసుకుని వస్తున్న పి పి పి మోడల్ పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేస్తుందని ప్రముఖ వైద్యులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఐ ఎం ఏ హాల్లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున రెడ్డి అధ్యక్షతన పిపిపి విధానం వల్ల లాభమా.నష్టమా అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పి పి పి విధానం తీసుకువస్తే కార్పొరేట్ గ్రూప్స్ నియంత్రణలోకి మెడికల్ కళాశాలలు వెళ్లిపోతాయని తెలిపారు. ఫ్యాకల్టీ, ఫీజు, విద్యార్థుల ఎంపిక వారి చేతుల్లో ఉంటుందని చెప్పారు. ఎవరు ఎక్కువ డబ్బు చెల్లిస్తే వారికే సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ వచ్చిన వారికి సీట్లు తక్కువగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు మెడికల్ కళాశాలలకు పి ప మోడల్ అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిందని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులను ఎకరాకు రూ. 5వేలు తో 700 నుంచి 1000 ఎకరాలు ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు సిద్ధమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో ఉన్న జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఫలితంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ప్రవేట్ సంస్థలకు అప్పగించే విధానానికి ప్రభుత్వాలు స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, డాక్టర్ గౌస్ పీర్, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ రామచంద్రయ్య, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ రామ గోపాల్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ శ్యామ్యూల్ చక్రవర్తి, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ పెంచలయ్య తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## బాలల సంరక్షణ కేంద్రాల్లో మంచి వాతావరణం కల్పించాలి...

జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** జిల్లాలో బాలల సంరక్షణలో భాగంగా లైసెన్స్ పొందని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లకు సంబంధించి తదుపరి కార్యాచరణ సిద్ధం చేసి అక్కడ వసతి పొందుతున్న పిల్లల విషయమై మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా స్థాయి బాలల సంరక్షణ సిఫారసుల కమిటీ సమావేశం జాయిన్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కమిటీ మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసి బాలల సంరక్షణ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా లైసెన్సు పొందిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లను తరచూ తనిఖీ చేయాలని అలాగే ఆ కేంద్రాలలో ఉన్న పిల్లలకు సంబంధించి పౌష్టిక ఆహారం సరఫరా, ఆరోగ్యం రక్షణ మరియు మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 11 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని ఇందులో ఉన్న పిల్లలకు సరైన ప్రేమ, ఆప్యాయత కుటుంబం లేకపోతే ఆ బాలలు సమాజంలో అసమానతలు కోల్పోయే ప్రమాదం ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు అనేక కారణాలవల్ల ఈ పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా సమస్యలు ఎదురవుతాయని దీనికి సంబంధించి బాలల సంరక్షణ కొరకు బాలల సంక్షేమ సమితి మరియు జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సభ్యుల ద్వారా ప్రభుత్వ పరిధిలో ఉన్న చర్యలనుపటిష్టపరచాలన్నారు. అలాగే బాల సదనం చిల్డ్రన్స్ హోమ్ తదితర కేంద్రాల్లో ఉన్న పిల్లల విద్యా బోధనలపై కూడా ప్రత్యేక దృష్టిని సారించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లకు ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు ప్రక్రియలో ప్రభుత్వ నియమ నిబంధలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ మిషన్ అధికారి శ్రీదేవి, జోనల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు శ్రీనివాసులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఓబుళపతి, డిపిఓ , ఖలీల్ భాషా , వైద్య అధికారులు డా. విష్ణు మూర్తి,డా.జయలక్ష్మి ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్య సాయి జిల్లా మడకశిర లో సెప్టెంబర్ 23, 2025 న మెగా జాబ్ మేళా.....

జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ శామ్ ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సుమారు బహుళ జాతీయ 11 కంపెనీలు హాజరు...

నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్, శ్రీ సత్య సాయిజిల్లా , ఆంధ్రప్రదేశ్.



శ్రీ సత్య సాయి జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు మడకశిర లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మడకశిర, దాదాపు 11 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో లాంటి 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు లో రిజిస్టర్ చేసుకోగలరు... బండ్ల హరికృష్ణ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ. శ్రీ సత్య సాయి జిల్లా.

## జిల్లాలో కొత్త ఈ-పాస్ యంత్రాల పంపిణీ ప్రారంభం

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాకు సంబంధించి మంజూరు చేసిన 1367 కొత్త ఈ-పాస్ యంత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ లాంఛనంగా డీలర్లకు యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ వారీగా షెడ్యూల్ ప్రకటించి, పాత యంత్రాలను తిరిగి స్వీకరించి వాటికి కొత్త ఈ-పాస్ యంత్రాలను అనుసంధానం చేశామన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా మండలాల వారీగా ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త యంత్రాల్లోని సౌకర్యాలను అధికారులచే డీలర్లకు వివరించారు. కొత్త ఈ-పాస్ యంత్రాల ద్వారా: కార్డు దారుడి కళ్ళు స్కాన్ చేసి, స్మార్ట్ కార్డు స్వైప్ చేసి, లేదా వేలిముద్రల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయవచ్చు. ఈ ఆధునిక సదుపాయాల వల్ల ఫెయిల్యూర్ కేసులు గణనీయంగా తగ్గడం తోపాటు రేషన్ సరుకులు వేగంగా, సులభంగా అందజేయగలుగుతున్నారని తెలిపారు. ఇకపై సెప్టెంబర్ 26వ తేదీ నుండి 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు రేషన్ సరుకులు అందజేయడముతో... జిల్లా వ్యాప్తంగా 1367 చౌక ధరల దుకాణాలలో ఈ-పాస్ యంత్రాల వినియోగం అధికారికంగా ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

శనివారం- 20 - సెప్టెంబర్- 2025

## జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టి బి అధికారి గా డా.బి .జయలక్ష్మి చేరిక.



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రాయదుర్గం కమ్యూనిటీ ఆసుపత్రి లో చర్మ వ్యాధుల వైద్యురాలుగా పనిచేస్తున్న డా బి.జయలక్ష్మి పదోన్నతి పై అనంతపురం జిల్లా కుష్టు , ఎయిడ్స్, టీబీ అధికారిగా నియామకం పొంది జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి ని కలిసి జాయనింగ్ రిపోర్ట్ చేసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కుష్టు, ఎయిడ్స్, టీబీ వ్యాధులు తగ్గడానికి ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టి బి అధికారి గా డా.బి .జయలక్ష్మి చేరిక.



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రాయదుర్గం కమ్యూనిటీ ఆసుపత్రి లో చర్మ వ్యాధుల వైద్యురాలుగా పనిచేస్తున్న డా బి.జయలక్ష్మి పదోన్నతి పై అనంతపురం జిల్లా కుష్టు , ఎయిడ్స్, టీబీ అధికారిగా నియామకం పొంది జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి ని కలిసి జాయనింగ్ రిపోర్ట్ చేసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కుష్టు, ఎయిడ్స్, టీబీ వ్యాధులు తగ్గడానికి ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



అమరావతి **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** అమరావతి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ , ఇతర మంత్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 16మంది ఎంపిక




జగ్గంపేట **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాలేజీ గేమ్స్ జూడో ఎంపిక కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపాల్ వేమగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాలేజీ గేమ్స్ సెక్రటరీ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రెఫరీగా జూడో మాస్టర్ తాండ్రోతు వీర వెంకటరమణ వ్యవహరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జూడో పోటీలకు ఎంపికైన ఎనిమిది మంది బాలురు, ఎనిమిది మంది బాలికలు వారందరికీ రాష్ట్రస్థాయిలో జూడో పోటీల్లో పాల్గొంటారని రిఫరీ వెంకటరమణ అన్నారు. ఈ జూడో పోటీల్లో ఎంపికైన ఉమ్మడి జిల్లా జూడో పోటీలకు ఎంపికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాలేజీ గేమ్స్ జూడో పోటీలకు ఎంపిక కార్యక్రమం జగ్గంపేట జూనియర్ కాలేజీలో నిర్వహించామని ఇందులో క్వాలిఫై అయిన వారందరూ రాష్ట్రస్థాయిలో జూడో పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిఫరీ సాయి కృష్ణ, దేవి కృష్ణ, లెక్చరర్స్ షేక్ మదీనా, సిహెచ్ రాము, అధిక సంఖ్యలో కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రై డే పాటిస్తే వ్యాధులకు దూరము.
## - వైద్యాధికారి డాక్టర్ ఎన్ పూజా




జగ్గంపేట, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** పరిసరాల్లో నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని ఫ్రైడే డ్రైడే రోజున నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్ట వచ్చునని వైద్యాధికారి ఎన్ పూజా అన్నారు. జగ్గంపేటలో పంచాయతీ కార్యదర్శి జి.శివ ఆధ్వర్యంలో దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వంటివి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించడానికి ఉద్దేశించి వివరించడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ఖాళీ డబ్బాలు, పూలకుండీలు, ఇతర వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎస్ పి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వైద్య,ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం




గండేపల్లి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** గండేపల్లి మండలం సూరంపాలేం ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు అపోలో ఆసుపత్రి, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో గర్ల్ స్టూడెంట్స్ కోసం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డా. పీ. అనుష విద్యార్థినులకు క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో-చాన్స్లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిశోర్ విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని డా. బి.హెచ్.వి.ఎస్. వరప్రసాద్ సమన్వయం చేయగా, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఐ.వి. వీరాంజనేయులు మరియు బి. రాంబాబు, విద్యార్థినిలు పాల్గొన్నారు.విద్యార్థులలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో క్యాన్సర్ పట్ల అవగాహన కలిగించడం లో డా. అనూష వ్యక్తిగతంగా విద్యార్థినులతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

# గత జిల్లా కలెక్టర్ అండతో సమగ్ర శిక్ష ఏపిసి అవినీతి అక్రమాలు

సెక్టోరియల్ ఆఫీసర్ల నియామకాల్లో ( డిపిసి) ని బైపాస్ చేసి రిజర్వేషన్ వర్గాలకు తీవ్ర ద్రోహం చేయడం ను తీవ్రంగా ఖండిస్తున్నాం

రిజర్వేషన్స్ సాధికారిక పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్



జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనంతపూర్ జిల్లాలో పనిచేస్తున్న కాలమంతా దళిత బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, వీరికి వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఏపిసి ని ప్రోత్సహిస్తూ రూల్స్ కు వ్యతిరేకంగా జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులు లేకుండా దొంగ దారిలో స్టేట్ ఆఫీస్ కు ఫైలు పంపడం అనేది దారుణం.

అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుత కలెక్టర్ సమీక్షించి న్యాయం చేయాలని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి కోరుకుంటుంది. గత కలెక్టర్ వినోద్ కుమార్ సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చి సంవత్సరం తర్వాత రద్దయిన నోటిఫికేషన్లో ఇది పోస్ట్ క్లబ్ చేయాల్సిన ఉండగా ఉన్న ఎనిమిది పోస్టల్ లో కేవలం రెండు పోస్టు మాత్రమే పెద్ద మొత్తంలో చేతులు మారి భర్తీ చేశారని ఆరోపణలు ఉన్నాయి ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగింది. తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ లో కూడా సమగ్ర శిక్ష ఏ పి సి భారీ ఎత్తున అవినీతిక్రమాలకు పాల్పడిందని జిల్లాలోని కుల సంఘ నాయకులు ప్రజాసంఘ నాయకులు అనేకసార్లు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లారు పోస్టుల భర్తీలో ఇంటర్వ్యూ లో హాజరైన వారందరి మార్పులు బయటికి చెప్పకుండా చెప్పమని గత కలెక్టర్ ని ఎన్నిసార్లు కలెక్టర్ ని ఏపీసి ని కోరిన వివరాలను రహస్యంగా పెట్టి తనకు కావాల్సిన వారి పేర్లను ఎంపిక చేసి రహస్యంగా రాష్ట్రస్థాయి అధికారులు ఆమోదం కోసం పంపడం జరిగింది. దీనిలో ప్రతిభకు తొక్కేసి తమకు కావాల్సిన వారిని నియమించుకోవడానికి సమగ్ర శిక్ష ఏమైనా ఏపీసీ జాగీరా? అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ నియామక ఫైలు సమగ్ర శిక్ష ఏపిసి గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుమ్మక్కై అయ్యారు అనడానికి నిదర్శనం ఇటీవల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్. కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ లో జి ఓ నంబర్ 2 మరియు జీవో నెంబర్ 10 ఫాలో కామని ఇస్తే, దానికి గత జిల్లా కలెక్టర్, ఏ పీ సి అందుకు విరుద్ధంగా అసిస్టెంట్ ఐ ఈ డి పోస్ట్ కు రీ నోటిఫికేషన్ ఇచ్చారు. రూల్స్ విరుద్ధంగా బడుగు బలహీన వర్గాలకు ద్రోహం చేసి ఇద్దరు కలిసి అవినీతికి పాల్పడి మార్చ్ డిస్ప్లే చేయకుండా దొంగ దారిలో స్టేట్ ఆఫీసుకు ఫైలు పంపిన విధానం రూల్స్ కు వ్యతిరేకం. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గత జిల్లా కలెక్టర్, సమగ్ర శిక్ష ఏపీసి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ రిజర్వేషన్ వర్గాల కోసం రిజర్వేషన్ వర్గాలకు వ్యతిరేకంగా పనిచేసినటువంటి విధానాన్ని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది . గత జిల్లా కలెక్టర్ దళిత బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేయడం జరిగింది. ప్రస్తుత కలెక్టర్ కొత్తగా భాధ్యతలు తీసుకున్నా ఓ ఆనంద్ విద్యాశాఖ లో రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని రాజ్యాంగబద్ధమైన పాలన చేయాలనీ జిల్లా పాలనలో విధివిధానాలలో జిల్లా గత కలెక్టర్ కేవలం బడుగు బలహీన వర్గాలను అణగ ద్రొక్కడానికి వారి ప్రయోజనాలను పక్కనపెట్టి పాలన చేసిన గత జిల్లా కలెక్టర్ కాలమంతా ఒక చీకటి పాలనగా రిజర్వేషన్ పరిరక్షణ రిజర్వేషన్ సాధికార పరీక్ష సమితి ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా అధ్యక్షుడు ముత్యాల్ రాజ్ మారెప్ప.తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేయలేక వైసీపీ కార్యాలయాలు పూర్తి చేసిన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

వైసిపి పార్టీ నేతలకు పిపిపికి,ప్రైవేటీకరణకు మధ్య తేడా కూడా తెలియదా?

మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ అంటూ వైసీపీ అసత్య ప్రచారం ఆపండి

పోతుల లక్ష్మీనరసింహులు, ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలు నిర్మాణం పూర్తి చేయకుండా శంకుస్థాపనలు, శిలాఫలకాలు మాత్రమే వేసి తమ పార్టీ కార్యాలయాలు రాజభవనాల్లాగా నిర్మించుకోవడం జరిగిందని ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయం నందు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ,31వ డివిజన్ ఇంచార్జ్ సాకే జయప్ప, టిడిపి బీసీ సెల్ జిల్లా నాయకులు రామలింగ, ఫణీంద్ర, హరి, జానపాటి సత్యనారాయణ లతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుతున్న వైసిపి నేతలు కాలేజీల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏ ఒక్క కళాశాల అయినా ఫ్యాకల్టీని తీసుకొచ్చారా, ఒక్క ఎంబిబిఎస్ సీటు అయినా భర్తీ చేశారా అని మండిపడ్డారు. ఐదు సంవత్సరాల పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టకుండా నిధులను మళ్లించి వైద్య విద్యార్థిని విద్యార్థుల ఆశలను అడియాసలు చేసి నేడు వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెనుగొండ మెడికల్ కళాశాల వద్ద ధర్నాకు పూనుకోవడం ఎంతవరకు సభమని ప్రశ్నించారు. అనంతపురం నగరంలో స్థానిక హెచ్ ఎల్ సి ఆఫీసు వద్ద వైసీపీ జిల్లా కార్యాలయం వేగంగా నిర్మాణం చేసిన మీకు రాష్ట్రంలో మెడికల్ కళాశాల నిర్మాణంలో ఎందుకు ఆలస్యం చేశారు అని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. పిపిపి విధానం వలన బిల్డింగు, ఇన్ఫ్రా వరకు మాత్రమే ప్రైవేటు వారి పని అని, కాలేజీల మేనేజ్మెంట్ మొత్తం ప్రభుత్వానిదేనని తెలిపారు. మొదటి పేజ్ లో పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లెలో నిర్మాణాలు, సౌకర్యాలు, ఎంబీబీఎస్ సీట్లను కేటాయించి అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఫేస్ టులో పెనుకొండ, పాలకొల్లు, అమరాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కాలేజీలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. వైసిపి పాలనలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం నిధులు అరకొరగా ఖర్చు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 నెలల్లోనే 516 కోట్లతో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వైసీపీ నేతల అసత్యపు ప్రచారాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు..

## ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పర్యటన/కార్యక్రమ వివరాలు:





అనంతపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెనుకొండ పట్టణ కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాలల వద్ద ఏర్పాటు చేసిన "ఛలో మెడికల్ కాలేజ్" నిరసన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో విద్య ఉండాలని, పేద విద్యార్థి కూడా పెద్ద చదువులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారు. అందులో భాగంగా వైద్య విద్య అందరికి చేరువ అందుబాటులో ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. కాని ప్రస్తుత ప్రభుత్వం విద్యను ప్రైవేటుపరం చేసే దిశగా, ఈ మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేయడం వైద్య విద్య చేయాలనే కళలు కనే ఒక సగటు విద్యార్థికి అన్యాయం చేయడం అని, ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచన ఉపసంహరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు అనంత వెంకట రామి రెడ్డి సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీమతి ఉషా శ్రీ చరణ్ , మాజీ శాసన సభ సభ్యులు శ్రీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శ్రీ జక్కంపూడి రాజా గారు, నియోజక వర్గ సమన్వయకర్తలు, ఉమ్మడి జిల్లాల యువజన సంఘ నాయకులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## కమలాపురం రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైళ్ల ను నిలుపుదల చేయాలి

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త మీగడ అశోక్ రెడ్డి.



కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** కమలాపురం రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైళ్లు నిలపాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త మీగడ అశోక్ కుమార్ రెడ్డి శుక్రవారం కమలాపురం రైల్వే అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కడప- గుంతకల్- కడప తిరుమల ఎక్స్ప్రెస్ (07521/07522), రాయలసీమ ఎక్స్ప్రెస్ (12793/12794), చెన్నై సూపర్ (12163/12164), జయంతి ఎక్స్ప్రెస్ (16381/16382) రైలు కరోనాకు ముందు కమలాపురంలో హాల్టింగ్ ఉండేదన్నారు. తిరుమల ఎక్స్ప్రెస్ అప్పటికి లేదు. కరోనా తర్వాత పైన తెలిపిన రైళ్లు అన్ని రద్దు చేశారు. ప్రస్తుతం తిరుపతి బళ్లారి ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్, నంద్యాల రేణిగుంట డెమో, వెంకటాద్రి ఎక్స్ప్రెస్, గుంటూరు ఎక్స్ప్రెస్ మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.కమలాపురం నియోజకవర్గం తో పాటు నియోజకవర్గం (వల్లూరు, వీరపునాయుని పల్లి, పెండ్లిమర్రి,) మైదుకూరు నియోజకవర్గం లో (చాపాడు, కాజీపేట, మైదుకూరు తదితర ప్రాంతాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది.)విద్యార్థులకు,వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు, ఆసుపత్రులకు వెళ్లే రోగులకు,గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లే నిరుద్యోగులకు, తీర్థయాత్రలకు వెళ్లే వారికి కమలాపురంలో ఎక్స్ప్రెస్ రైళ్లు స్టాపింగ్ ఇస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణమే పరిశీలించి ప్రజల సౌకర్యార్థం పైన తెలిపిన రైలను కమలాపురం రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల శివారెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్



కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏ ఐ కె ఎస్) వైయస్సార్. కడప జిల్లా సమితి. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నందు రైతు సంఘం నాయకులు ఉల్లి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 15000 ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, అత్యధికంగా కమలాపురం నియోజకవర్గం ఒక్క వీరపునాయనిపల్లె మండలంలోనే 3000 ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, వేసిన పంట చేతికొచ్చిందని సంతోషపడే దానికంటే ఉల్లి వేసిన రైతులు తీవ్రమైన బాధలో ఉన్నార ని నిన్నటి దినం కర్నూలు మార్కెట్ యార్డులో క్వింటాల్ ఎర్రగడ్డలను 50 రూపాయలకు కొంటామని చెప్పిన విషయాన్ని పత్రికలలో ప్రధాన శీర్షికలలో చూస్తా ఉంటే మనసు తరుక్కు పోతా ఉందని, ఉల్లి పంట వేసిన రైతుల దౌర్భాగ్యం ఏమిటని వారు ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా సర్వన్నోతాధికారి వెంటనే స్పందించి వ్యాపారులు ముందుకు వస్తే తప్ప ,కమలాపురం, మైదుకూరు మార్కెట్ యార్డులలో ఉల్లి పంటను కొనుగోలు చెయ్యలేమని చెప్పడం చూస్తా ఉంటే ఆశ్చర్యం వేస్తా ఉన్నదని, వ్యాపారులు ముందుకు రాలేదన్న విషయాన్ని సాకుగా చూపించడం మాని వెంటనే ప్రభుత్వం ప్రకటించిన కేంద్రాలలో మద్దతు ధర 1200 రూపాయలతో ఉల్లి కొనుగోలును వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో ఉల్లి రైతుల పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యం లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగా సురేష్, సిపిఐ కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి జి. నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీల కులాల వరకు అత్యంత ప్రాతినిథ్యం ఇస్తూ కొన్ని ప్రత్యేక నిధులు వారి కాలనీలో వారి సంక్షేమ. అభివృద్ధి కోసం ప్రాతినిథ్యం ఇస్తూ జీవోలు నిధులు విడుదల చేస్తూ ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్యలైనా ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యని పరిష్కారం దిశలో నడిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికీ ఆదేశాలు జారీ చేస్తూ ఉంటాయి అయితే అనంతపురం జిల్లా పామిడి మండలం రామగిరి ఎగువ తండా గ్రామంలో దాదాపుగా42 గిరిజన రైతులగాను 106 ఎకరములు భూములకు పోయి వ్యవసాయం చేయుటకు రామగిరి గ్రామ రెవెన్యూ రికార్డు ప్రకారం రాస్తా ఉన్నప్పటికీ కొంతమంది అగ్రకుల భూస్వాములు దౌర్జన్యంతో ఆక్రమించినప్పటికీ గిరిజన రైతులకు ఆ రస్తాయందు రానివ్వకుండా రస్తాను అక్రమ దౌర్జన్యాలతో గిరిజన రైతులు పొలాలన్నీ బీడులుగా మారుస్తూ గిరిజన రైతు వ్యవసాయ ఉపాధితో పాటు జీవనోపాధి కోల్పోతున్న పరిస్థితి అందరికి తెలిసిన విషయమే ఈ విషయంపై జిల్లా గౌరవ కలెక్టర్ ఆర్డీఓ తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ గత తొమ్మిది మాసాలుగా తిరుగుతున్నప్పటికీ మరియు భారత రాష్ట్ర కమిషన్లు గిరిజన రైతులకు న్యాయం చేయగలరని నోటీసులు ఇచ్చినప్పటికీ రైతులు పురుగు మందుల డబ్బాలతో నిరసనలు తెలిపినప్పటికీ పలు పత్రికల్లో ప్రచూరి అయినప్పటికీ పామిడి తాహాసిల్దార్ ప్రస్తుతం వరకు రస్తాని చూపించి గిరిజన రైతులకు ఆదుకున్న పాపాన పోలేదు అధికారులను లక్ష్యంతోనే గిరిజన రైతులు జీవనోపాధితోపాటు వ్యవసాయ ఉపాధి అధికారులు నిర్లక్ష్యంతోనే కోల్పోతున్నారు ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులు గుర్తించి గిరిజన రైతులకు రస్తా కల్పించి వారి వ్యవసాయ ఉపాధి నీ కోల్పోకుండా చూసి వారిని ఆదుకోవాలని గుంతకల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు డిమాండ్ చేశారు.

## వీరమరణం పొందిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



దేశ సరిహద్దులు లో ప్రతినిత్యము మనకోసం కాపులాకాస్తు వీర మరణం పొందిన సైనికులను, ఆపరేషన్ సింధూర్ లో మరణించిన సైనికులను, విది నిర్వహణలో నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు

అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** కలెక్టర్ ఆఫీసులో సాయి ట్రస్టు అధ్యక్షులు డా విజయ సాయికుమార్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఈనెల 20వ తారీఖున మహాలయ పక్షాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కి వివరించి వారిని కార్యక్రమానికి ఆహ్వానించి పోస్టర్ ను వారిచే ఆవిష్కరించారు. ముఖ్యంగా మనకోసం మన దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీర సైనికుల కొరకు పోలీసులు కొరకు మోక్ష నారాయణునికి ముక్తి హెూమం నిర్వహిస్తున్నామని వారికి ముక్తి ప్రసాదించాలని మోక్ష దీపాలను వెలిగిస్తున్నామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయి కుమార్ తెలిపారు .

## పెనుకొండ లో హెూరెత్తిన "ఛలో మెడికల్ కాలేజ్" ఉద్యమం





పెనుకొండ, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెనుకొండ వద్ద నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజ్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగంల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంకు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, అనంతపురం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రొబేషనరీ ఎస్సైలకు డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ






అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ఈరోజు డ్రోన్ ఆపరేటింగ్ పై ప్రొబేషనరీ ఎస్సైలకు తర్ఫీదునిచ్చారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది ప్రొబేషనరీ ఎస్సైలను స్థానిక డి.టి.సి ఆవరణకు రప్పించి సుశిక్షితులైన ఏ.ఆర్ పోలీసు సిబ్బంది డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణనిచ్చారు. ముందుగా... డ్రోన్ల సేవలు పోలీసులు ఏవిధంగా వినియోగించుకోవచ్చో డ్రోన్ ఆపరేటింగ్ లో సుశిక్షితుడైన కానిస్టేబుల్ వీరేంద్రనాథ్ రెడ్డి శిక్షణలో భాగంగా వివరించారు. అనంతరం అవుట్ డోర్ శిక్షణలో భాగంగా డ్రోన్లు ఎలా ఆపరేట్ చేయాలి, ఏలాంటి సందర్భాలలో డ్రోన్ ఎగురవేయవచ్చో ప్రాక్టికల్ గా చూయిస్తూ తర్ఫీదునిచ్చారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎలా వాడవచ్చో శిక్షణ ఇచ్చారు.

## జిల్లా పోలీస్ శాఖకు..నూతన జాగిలం 'టైగర్'

### నూతన జాగిలాన్ని పరిశీలించిన...జిల్లా ఎస్.పి శ్రీ పి.జగదీష్

### మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి జిల్లాకు చేరుకున్న కొత్త జాగిలం



అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** నార్కోటిక్స్ పసిగట్టడం... నేర పరిశోధనలో (ట్రాకర్) 'క్లూ' ఇవ్వడంలో ఈ జాగిలం దిట్ట కేసుల చేధన, నేరస్థులను గుర్తించడం, నార్కోటిక్స్ (గంజాయి, తదితర మత్తు పదార్థాలు) పసిగట్టడంలో దిట్ట అయిన నూతన పోలీసు జాగిలం 'టైగర్' జిల్లా పోలీస్ శాఖకు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ తెలిపారు. కీలక కేసుల ఛేదింపు సవాళ్లను తిప్పికొట్టడంలో ఉపయోగపడే ఈ జాగిలం రాకతో జిల్లా పోలీస్ శాఖ మరింత బలోపేతం కావడం జరిగిందన్నారు. 'టైగర్' అనే బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన నూతన జాగిలం మంగళగిరి హెడ్ హెడ్ క్వార్టర్స్ లో 10 నెలల పాటు శిక్షణ పొందిందన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పోలీస్ జాగిలం 'టైగర్' ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలకమైన జాగిలాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డాగ్ స్క్వాడ్ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ జాగిలంతో మొత్తం డాగ్ స్క్వాడ్ సంఖ్య 7 కి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్.ఐ పవన్ కుమార్, డాగ్ హ్యాండ్లర్ పెద్దన్న 3362) పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కలియ తిరిగి పలు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ





అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కలియ తిరిగారు. పోలీస్ రక్షక్ స్కూలును సందర్శించి అక్కడి చిన్నారులతో ముచ్చటించారు. విద్యాభ్యాసంపై ఆరా తీశారు. చిన్నారులకు స్కూలులో కల్పించిన వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. పోలీస్ రక్షక్ స్కూలు కోసం నూతనంగా నిర్మించిన భవన సముదాయాన్ని, నిర్మాణ దశలో ఉన్న కమాండ్ కంట్రోల్ గదుల పనులను చూశారు. అనంతరం ... జిల్లా పోలీస్ ఆయుధగారాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. పోలీస్ క్యాంటీన్ కు వెళ్లి విక్రయాలు, నిర్వహణపై తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఆర్ అదనపు ఇలియాస్ బాషా, ఎస్బీ సి.ఐ క్రాంతికుమార్ , తదితరులు వెళ్లారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న లేడీ డాక్టర్ ను ప్రేమించమని వెంటపడి వేధిస్తున్న గిద్దలూరి మోహన్ సాయి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు




అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమర్జెన్సీ వార్డు లో హౌస్ సర్జన్ గా పనిచేస్తున్న లేడీ డాక్టర్ వెంట గుర్తు తెలియని వ్యక్తి ప్రేమించమని వెంటపడుతున్నాడు అని ఆసుపత్రి సూపరింటెండ్ సుబ్రమణ్యం గారు ఇచ్చిన పిర్యాదు పై కేసు రిజిస్టర్ చేసి, ఆ వెంట పడుతున్న వ్యక్తిని గుర్తించి ఈరోజు ఉదయం అతన్ని అరెస్ట్ చేయడమైనది, రిమాండు కు తరలిస్తున్నాము ముద్దాయి పేరు గిద్దలూరి మోహన్ సాయి , వయస్సు 27 సం ,,రాలు తండ్రి .శివ లింగయ్య, సిండికేట్ నగర్, అనంతపురం రూరల్ మండలం, ఇతను కాలేజీ లో డిగ్రీ వరకు చదివి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు.సదరు మోహన్ సాయి 13.09.2024 వ తేదీన దగ్గు ఉన్నది అని చికిత్స నిమిత్తం వచ్చి సదరు డాక్టర్ తో చికిత్స అనంతరం ప్రేమించమని ఆమె వెంటపడటం ప్రారంభించాడు

## గత జిల్లా కలెక్టర్ అండతో సమగ్ర శిక్ష ఏపీసీ అవినీతి అక్రమాలు

### సెక్టోరియల్ ఆఫీసర్ల నియామకాల్లో ( డిపిసి) ని బైపాస్ చేసి రిజర్వేషన్ వర్గాలకు తీవ్ర ద్రోహం చేయడం ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### రిజర్వేషన్స్ సాధికారిక పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుత కలెక్టర్ సమీక్షించి న్యాయం చేయాలని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి కోరుకుంటుంది. గత కలెక్టర్ వినోద్ కుమార్ సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చి సంవత్సరం తర్వాత రద్దయిన నోటిఫికేషన్లో ఇది పోస్ట్ క్లబ్ చేయాల్సిన ఉండగా ఉన్న ఎనిమిది పోస్టల్ లో కేవలం రెండు పోస్టు మాత్రమే పెద్ద మొత్తంలో చేతులు మారి భర్తీ చేశారని ఆరోపణలు ఉన్నాయి ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగింది. తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ లో కూడా సమగ్ర శిక్ష ఏ పి సి భారీ ఎత్తున అవినీతిక్రమాలకు పాల్పడిందని జిల్లాలోని కుల సంఘ నాయకులు ప్రజాసంఘ నాయకులు అనేకసార్లు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లారు పోస్టుల భర్తీలో ఇంటర్వ్యూ లో హాజరైన వారందరి మార్పులు బయటికి చెప్పకుండా చెప్పమని గత కలెక్టర్ ని ఎన్నిసార్లు కలెక్టర్ ని ఏపీసి ని కోరిన వివరాలను రహస్యంగా పెట్టి తనకు కావాల్సిన వారి పేర్లను ఎంపిక చేసి రహస్యంగా రాష్ట్రస్థాయి అధికారులు ఆమోదం కోసం పంపడం జరిగింది. దీనిలో ప్రతిభకు తొక్కేసి తమకు కావాల్సిన వారిని నియమించుకోవడానికి సమగ్ర శిక్ష ఏమైనా ఏపీసీ జాగీరా? అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ నియామక ఫైలు సమగ్ర శిక్ష ఏపిసి గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుమ్మక్కై అయ్యారు అనడానికి నిదర్శనం ఇటీవల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్. కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ లో జి ఓ నంబర్ 2 మరియు జీవో నెంబర్ 10 ఫాలో కామని ఇస్తే, దానికి గత జిల్లా కలెక్టర్, ఏ పీ సి అందుకు విరుద్ధంగా అసిస్టెంట్ ఐ ఈ డి పోస్ట్ కు రీ నోటిఫికేషన్ ఇచ్చారు. రూల్స్ విరుద్ధంగా బడుగు బలహీన వర్గాలకు ద్రోహం చేసి ఇద్దరు కలిసి అవినీతికి పాల్పడి మార్క్స్ డిస్ప్లే చేయకుండా దొంగ దారిలో స్టేట్ ఆఫీసుకు ఫైలు పంపిన విధానం రూల్స్ కు వ్యతిరేకం. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గత జిల్లా కలెక్టర్, సమగ్ర శిక్ష ఏపీసి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ రిజర్వేషన్ వర్గాల కోసం రిజర్వేషన్ వర్గాలకు వ్యతిరేకంగా పనిచేసినటువంటి విధానాన్ని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది . గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనంతపూర్ జిల్లాలో పనిచేస్తున్న కాలమంతా దళిత బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, వీరికి వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఏపిసి ని ప్రోత్సహిస్తూ రూల్స్ కు వ్యతిరేకంగా జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులు లేకుండా దొంగ దారిలో స్టేట్ ఆఫీస్ కు ఫైలు పంపడం అనేది దారుణం. గత జిల్లా కలెక్టర్ దళిత బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేయడం జరిగింది. ప్రస్తుత కలెక్టర్ కొత్తగా భాద్యతలు తీసుకున్నా ఓ ఆనంద్ విద్యాశాఖ లో రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని రాజ్యాంగబద్ధమైన పాలన చేయాలనీ జిల్లా పాలనలో విధివిధానాలలో జిల్లా గత కలెక్టర్ కేవలం బడుగు బలహీన వర్గాలను అణగ ద్రొక్కడానికి వారి ప్రయోజనాలను పక్కనపెట్టి పాలన చేసిన గత జిల్లా కలెక్టర్ కాలమంతా ఒక చీకటి పాలనగా రిజర్వేషన్ పరిరక్షణ రిజర్వేషన్ సాధికార పరీక్ష సమితి ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో రిజార్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా అధ్యక్షుడు ముత్యాల్ రాజ్ మారెప్ప.తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేయలేక వైసీపీ కార్యాలయాలు పూర్తి చేసిన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

### వైసిపి పార్టీ నేతలకు పిపిపికి,ప్రైవేటీకరణకు మధ్య తేడా కూడా తెలియదా?

### మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ అంటూ వైసీపీ అసత్య ప్రచారం ఆపండి

### పోతుల లక్ష్మీనరసింహులు, ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలు నిర్మాణం పూర్తి చేయకుండా శంకుస్థాపనలు, శిలాఫలకాలు మాత్రమే వేసి తమ పార్టీ కార్యాలయాలు రాజభవనాల్లాగా నిర్మించుకోవడం జరిగిందని ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయం నందు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ,31వ డివిజన్ ఇంచార్జ్ సాకే జయప్ప, టిడిపి బీసీ సెల్ జిల్లా నాయకులు రామలింగ, ఫణీంద్ర, హరి, జానపాటి సత్యనారాయణ లతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుతున్న వైసిపి నేతలు కాలేజీల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏ ఒక్క కళాశాల అయినా ఫ్యాకల్టీని తీసుకొచ్చారా, ఒక్క ఎంబిబిఎస్ సీటు అయినా భర్తీ చేశారా అని మండిపడ్డారు. ఐదు సంవత్సరాల పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టకుండా నిధులను మళ్లించి వైద్య విద్యార్థిని విద్యార్థుల ఆశలను అడియాసలు చేసి నేడు వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెనుగొండ మెడికల్ కళాశాల వద్ద ధర్నాకు పూనుకోవడం ఎంతవరకు సభమని ప్రశ్నించారు. అనంతపురం నగరంలో స్థానిక హెచ్ ఎల్ సి ఆఫీసు వద్ద వైసీపీ జిల్లా కార్యాలయం వేగంగా నిర్మాణం చేసిన మీకు రాష్ట్రంలో మెడికల్ కళాశాల నిర్మాణంలో ఎందుకు ఆలస్యం చేశారు అని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. పిపిపి విధానం వలన బిల్డింగు, ఇన్ఫ్రా వరకు మాత్రమే ప్రైవేటు వారి పని అని, కాలేజీల మేనేజ్మెంట్ మొత్తం ప్రభుత్వానిదేనని తెలిపారు. మొదటి పేజ్ లో పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లెలో నిర్మాణాలు, సౌకర్యాలు, ఎంబీబీఎస్ సీట్లను కేటాయించి అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఫేస్ టులో పెనుకొండ, పాలకొల్లు, అమరాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కాలేజీలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. వైసిపి పాలనలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం నిధులు అరకొరగా ఖర్చు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 నెలల్లోనే 516 కోట్లతో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వైసీపీ నేతల అసత్యపు ప్రచారాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు..

## ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి

### రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి

### వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి

### ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

### డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానంలో కొనసాగించి సకాలంలో నోటిఫికేషన్ విడుదల చేయాలి

### విద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి

### ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు




అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** అనంతపురం అర్బన్:: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇదే అనంతపురం సాక్షిగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కేంద్రంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలపలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని,, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శి మంజునాథ్ ఉమామహేశ్ నాయకులు భాస్కర్ కార్తీక్ కుమార్ నాని జోసెఫ్ అక్రమ్ ఉదయ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా అందించాలి

### బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

### నిర్దేశిత లక్ష్యాల మేరకు మాతా శిశు సంరక్షణ – పోషణ్ అభియాన్ అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందలి సమావేశ హాలులో సంక్షేమ మరియు విద్యా శాఖలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజలకు అందాల్సిన లబ్ధి అర్హులైన వారికి తప్పకుండా అందాలన్నారు. విద్యా శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు సమన్వయంతో పని చేసి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను తెలపాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష సమన్వయంగా ఎంఈఓలతో సమీక్ష చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉంటే పనిచేసేలా సంబంధిత ఏజెన్సీకి తెలిపి చర్యలు సత్వరమే తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో, కేజీబీవీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. అవసరం మేరకు సదరు పంచాయతీ నుండి పారిశుధ్యానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామ స్థాయి వరకు సేవలు పక్కాగా అందాలని, పోషన్ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసే వివరాలు వాస్తవికంగా ఉండాలని, పోషకాహార లోపంతో ఉన్న మాల్ న్యూట్రిషన్ పిల్లలు, బరువు తక్కువ గల పిల్లలు వంటి వివరాలు, వారికి అందిస్తున్న సపోర్ట్, తీసుకోవాల్సిన చర్యలు, ప్రోగ్రెస్ తదితరాలు చేపట్టాలని, నిర్దేశిత ప్రొఫార్మాలో సిడిపిఓ, సూపర్వైజర్లు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710